**ప్రజలకు / పాఠకులకు ముఖ్య విజ్ఞప్తి**

"ప్రజాప్రశ్న" దినపత్రిక పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు, విరాళాలు, ప్రకటనల పేరుతో నగదు లేదా ఇతర రూపంలో డిమాండ్ చేస్తే దయచేసి నమ్మవద్దు.

అలాంటి వ్యక్తుల వివరాలను వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రజాప్రశ్న యాజమాన్యం

PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 6 సంచిక: 72, పేజీలు - 08

బుధవారం, సెప్టెంబర్ 9, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# ఓవర్ టు ఎర్రవెల్లి

## - ఎర్రవెల్లి వద్ద ఉత్కంఠ

- కేసీఆర్ నివాసం ముట్టడికి దళిత నాయకుల పిలుపు
- అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- మేడ్చల్ వద్ద అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపైనే నిరసనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. కాంగ్రెస్ నేతలు డప్పులతో ఎర్రవల్లి ఫాంహౌజ్ ముట్టడించడానికి ప్రయత్నించిన సందర్భంగా కేసీఆర్‌ను పరామర్శించేందుకు, ఆయనకు రక్షణగా ఎర్రవల్లికి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు హకీంపేట వద్ద అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సంచలన ఆరోపణలకు తెరతీశారు. కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్‌పై కుట్రపూరితంగా హత్యాయత్నానికి పాల్పడ్డాయని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న సమయంలో పోలీసులు కేటీఆర్‌ను అదుపులోకి తీసుకుని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ మీడియాతో మాట్లాడిన కేటీఆర్



ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని ఆరోపించారు. కేసీఆర్ ఫాంహౌజ్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. అదే సమయంలో తమ సొంత నాయకుడి నివాసానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. దీనిపై డీజీపీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ శ్రేణులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ నివాసం వైపు కాంగ్రెస్ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద వందలాది మంది పోలీసులను మోహరించామని అధికారులు చెప్పినప్పటికీ తమ నాయకుడి

2లో..

# వడోదరా స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రశంసలు

## - ప్రధాని మోదీ భావోద్వేగం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ " నేను ఒక

2లో..

# స్పీకర్ vs హరీష్ రావు

## - చీర లాగారు.. గొంతు పిసికారన్న హరీష్

## - నా తఓల్లికి అవమానం జరిగిందన్న స్పీకర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలాయి. సోమవారం నాడు అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనలు, స్పీకర్ స్థానాన్ని అవమానించారనే ఆరోపణల చుట్టూ మంగళవారం నాటి సభ అత్యంత ఉద్రిక్తంగా మారింది. సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు వేర్వేరు అంశాలపై నినాదాలతో హోరెత్తించడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.

2లో..

# కోర్టులో ఊరట.. అంతలోనే సస్పెన్షన్

## - ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లు సెషన్ మొత్తానికి సస్పెండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిల రిమాండ్‌ను నాంపల్లి కోర్టు మంగళవారం

2లో..

# అభివృద్ధితో ఓటు బ్యాంక్‌ను పెంచుకుందాం

## - మంగళగిరిలో రెండవ రోజు టీడీపీ నాయకత్వ సదస్సు

## - అభివృద్ధి ద్వారానే ఓటు బ్యాంకు పెంచుకోవాలని చంద్రబాబు పిలుపు

## - రాబోయే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులన్న సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'ఓటు వేసే అలవాటు లేని వారిని కూడా మార్చుకుందాం. విమర్శలను కూడా సానుకూలంగా మార్చుకుని ప్రజల మద్దతు కూడగట్టాలి. మనం చేస్తున్న అభివృద్ధితో ఓటు బ్యాంక్ పెంచుకుందాం'అని టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో సుస్థిర అభివృద్ధిపై మంగళవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గ స్థాయి అభివృద్ధి అనుసంధానం కావాలి అని పిలుపునిచ్చారు. నియోజకవర్గ గ్రాస్ డొమెస్టిక్ ప్రాడెక్టులో విజయవాడ సెంట్రల్, పాలకొల్లు, మండపేట, చిలకలూరిపేట, నెల్లూరు సిటీ, తణుకు ముందు ఉన్నాయి అని చెప్పుకొచ్చారు. అభివృద్ధిపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా వారి వద్దకు తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు.

### డేటా సెంటర్‌కు నీరు అసలు సమస్యే కాదు

'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ వస్తే భారత్‌లోని ఇతర రాష్ట్రాలు అసూయపడ్డాయి. మన రాష్ట్రంలో కొందరు వ్యక్తులు కుట్రలు చేస్తూ దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. డేటా సెంటర్లకు కావాల్సిన 5 టీఎంసీల నీరు అసలు సమస్యే కాదు'అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు

2లో..

# చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు

## 'నిజం గెలిచింది' కార్యక్రమానికి లోకేశ్ పిలుపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నేటితో (సెప్టెంబర్ 9) మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా 'నిజం గెలిచింది' పేరిట రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా, ఆయన నిర్దోషిగా బయటకు వచ్చినందుకు గుర్తుగా పార్టీ కార్యాలయాలు, ఇళ్లు, బూత్ స్థాయిలో 53 దీపాలు వెలిగించి, ఆ రోజును 'బ్లాక్ డే'గా పాటించాలని ఆయన శ్రేణులకు సూచించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్ ముగింపు సభలో లోకేశ్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ కార్యకర్తల పోరాటాలు, త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. "ఒక తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య, మంజుల వంటి కార్యకర్తలపై గత ప్రభుత్వం దాడులు చేసింది. కొందరిని హతమార్చింది. వారి త్యాగాల వల్లే మనం ఇవాళ నాయకులుగా ఉన్నాం. ఈ విషయాన్ని ఎవరూ మర్చిపోవద్దు" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. నాయకులకు శిక్షణ ఇచ్చేందుకు, ప్రజలకు మరింత చేరువయ్యే వ్యూహాలపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకోసారి ఇలాంటి కాంక్లేవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

### నేతలకు 'త్రీ-పీ' మంత్రం

నాయకులంతా మూడు 'పీ'ల (పార్టీ, పర్సనల్, ప్రభుత్వం) సూత్రాన్ని తప్పక

2లో..

# రేవంత్ రెడ్డి ఇక నిన్ను వదిలిపెట్టం

## - ఇంకా 823 రోజులు మాత్రమే ఉందన్న కేటీఆర్

- ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం
- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హిట్లర్ కంటే ఘోరమైన గతి పడుతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. 'ఇంకా 823 రోజులు మాత్రమే ఉంది, నిన్ను వదిలిపెట్టం రేవంత్ రెడ్డి. మా నాయకుడి దగ్గరికి వెళుంటే మమ్మల్ని అరెస్ట్ చేసి బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టారు. చట్టాలను గౌరవించి మేము పోలీస్ స్టేషన్‌లో ఉంటే, కాంగ్రెస్ నాయకులు గూండాలను ఉసిగొల్పి మా మీద దాడి చేయించే ప్రయత్నం చేశారు. ఈ కాంగ్రెస్ నాయకులకు చట్టాల మీద, న్యాయవ్యవస్థ మీద గౌరవం లేదు'అని కేటీఆర్ మండిపడ్డారు. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'ఓ కాంగ్రెస్ సభ్యుడు కేసీఆర్ చనిపోవాలని కోరుకుంటున్నారు. తెలంగాణ సాధించినందుకు కేసీఆర్ చనిపోవాలా.? ఏడు డీఏలు పెండింగ్‌లో పెట్టారు, పెన్షనర్లకు బెనిఫిట్లు లేవు. మహిళా నేతలపై అత్యంత హేయంగా ప్రవర్తించారు. మా సభ్యుడు స్పీకర్‌ను ఉద్దేశించి ఏమీ అనలేదు. అయినప్పటికీ కేసీఆర్ ఆదేశాలతో, మా సభ్యుడు తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

### సీఎం రేవంత్ రెడ్డిది క్రిమినల్ మనస్తత్వం

'క్రిమినల్ మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి తెలంగాణకు రావడం ప్రజల దురదృష్టకరం. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై అత్యంత హేయమైన దాడి. మహిళా నాయకురాళ్లను చుట్టుముట్టి లాగడం, గొంతు పట్టుకోవడం, చీర లాగడం ద్వారా దుశ్శాసన పర్వానికి తెర'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు స్పీకర్‌ను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు చేస్తోంది. స్పీకర్‌ను ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. స్పీకర్ బాధపడి ఉంటే వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ఎమ్మెల్సీ విచారం వ్యక్తం చేశారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేశాం

'కేసీఆర్ ఇంటిపైకి కాంగ్రెస్ గూండాలను ప్రభుత్వం పోలీసు ఎస్కార్ట్‌తో పంపింది అని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ మరణాన్ని కోరుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన కోసం 14 ఏళ్ల ఉద్యమం చేసిన కేసీఆర్‌ను ఎందుకు చావాలని కోరుతున్నారని ప్రశ్నించారు. రైతుబంధు ద్వారా 70 లక్షల మంది రైతులకు కేసీఆర్ అండగా నిలిచారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ల ద్వారా ప్రజలకు అండగా నిలిచామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు.

### నిరుద్యోగ భృతి రూ.4,000 హామీలు ఏమయ్యాయి

కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ రైతుల ఆకాంక్షలను నెరవేర్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ఈ శతాబ్దపు అతిపెద్ద మోసంగా అభివర్ణించారు. 420 హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పిన హామీలపై నిలదీశారు. మహిళలకు రూ.2,500, తులం బంగారం, రైతులకు రూ.15,000 రైతు భరోసా హామీలపై కేటీఆర్ ప్రశ్నించారు. రైతు కూలీలు, కౌలు రైతులు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన

2లో..

# గణేశ్ మండపాల నమోదు తప్పనిసరి

## - వివరాలు తెలిపిన సీపీ సజ్జనార్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గణేష్ నవరాత్రి ఉత్సవాలకు హైదరాబాద్ మహానగరం రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలోనే గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి హైదరాబాద్ సిటీ పోలీసులు కీలక సూచనలు చేశారు. మండపాల నిర్వాహకులు ముందుగానే తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. గణేష్ మండపాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలకు

# అసెంబ్లీ సాక్షిగా స్టాలిన్‌పై బాడీ షేమింగ్ సైగ

## - క్లారిటీ ఇచ్చిన సీఎం విజయ్

2లో..



# ఖాళీ స్థలాల్లో హరిత వనాలు

## పరిశ్రమలకు ఏపీ గ్రీన్ చైర్మన్ నాగబాబు సూచన



తొండంగి(ప్రశ్న న్యూస్) పరిశ్రమల పరిధిలోని ఖాళీ స్థలాలను దశలవారీగా హరిత వనాలుగా అభివృద్ధి చేయాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు సూచించారు. పర్యావరణం, జీవవైవిధ్య పరిరక్షణకు గ్రీన్‌బెల్ట్‌ను విస్తరించడంతోపాటు స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.మంగళవారం కాకినాడ జిల్లా తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలోని దివిస్ లేబొరేటరీస్‌ను నాగబాబు సందర్శించారు. పరిశ్రమలో ఇప్పటికే అభివృద్ధి చేసిన గ్రీన్‌బెల్ట్, ప్లాంటేషన్ ప్రాంతాలను పరిశీలించారు. భవిష్యత్తులో మరింత పచ్చదనం పెంచేందుకు అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు. పరిశ్రమ ప్రతినిధులు చేపడుతున్న ప్లాంటేషన్ కార్యక్రమాలు, గ్రీన్‌బెల్ట్ విస్తరణ ప్రణాళికలను వివరించారు.

### మియావాకి విధానంలో..

అనుకూలమైన ప్రాంతాల్లో మియావాకి విధానంలో దట్టమైన వనాలను అభివృద్ధి చేయాలని నాగబాబు సూచించారు. పెద్దగా పెరిగే స్థానిక వృక్ష జాతులను ఎంపిక చేసి నాటాలని చెప్పారు. పరిశ్రమ యాజమాన్యాలు, ఉద్యోగులు సమష్టి బాధ్యతతో మొక్కల సంరక్షణకు కృషి చేయాలని కోరారు.

### 25,150 మొక్కలు నాటారు

దివిస్ లేబొరేటరీస్ ప్రాంగణంలో ఇప్పటి వరకు వివిధ జాతులకు చెందిన 25,150 మొక్కలు నాటినట్లు పరిశ్రమ ప్రతినిధులు నాగబాబుకు తెలిపారు. అనంతరం 100 మందికి పైగా ఉద్యోగులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ఉద్యోగులు చురుగ్గా పాల్గొనడాన్ని అభినందించారు.

### సీఎస్ఆర్ కార్యక్రమాలపై వివరణ

దివిస్ లేబొరేటరీస్ చేపడుతున్న సీఎస్ఆర్ కార్యక్రమాలను ప్రతినిధులు నాగబాబుకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవల కోసం కేటాయిస్తున్న సీఎస్ఆర్ నిధులు, వాటి వినియోగం, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను అందించారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తాత మధు దిష్టిబొమ్మ దహనం

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## కాంగ్రెస్ నాయకుల డిమాండ్



బోడుప్పల్(ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అహంకారపూరిత వ్యాఖ్యలను నిరసిస్తూ బోడుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద,అలాగే బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు.స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పొగుల నర్సింహారెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్,చెంగిచెర్ల మాజీ కార్పొరేటర్లు,కాంటెస్ట్ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్,మేడ్చల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసర్ల బీరప్ప,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల శ్రీకాంత్,మైనారిటీ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత యాదవ్,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీస్ అధికారులు



బోడుప్పల్(ప్రశ్న న్యూస్) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి మేడిపల్లి పోలీసులను డిమాండ్ చేశారు.హౌస్ అరెస్ట్‌లో ఉన్న మంద సంజీవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు చేపడుతుంటే పోలీసులు వారిని అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు.అదే సమయంలో కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు."బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేస్తున్న పోలీసులు..కాంగ్రెస్ నాయకులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు..?"అని ఆయన ప్రశ్నించారు.అధికార పార్టీకి పోలీసులు కొమ్ముకాస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని ఆరోపించారు.బీఆర్ఎస్ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని,కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిని గుర్తించి తక్షణమే అరెస్ట్ చేయాలని మంద సంజీవరెడ్డి డిమాండ్ చేశారు.ఈ ఘటనలకు సంబంధించిన ఆధారాలు,సమాచారాన్ని మేడిపల్లి సీఐకి అందించినట్లు తెలిపారు.ఘటనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్,బందారం శ్రీధర్ గౌడ్,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

**హైదరాబాద్** బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

**హైదరాబాద్** బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమరభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తిలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22ం ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోటీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది. వెంటనే ఉనీ ను రద్దు చేయక పోతే మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని అన్నారు. నిన్న అసెంబ్లీ వద్ద ఎతీబ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నాము. ప్రతి పక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబులు ప్రభుత్వం దగ్గర లేక పోవడం వల్ల ఇదంతా నాటకం అదిస్తున్న ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎతీబ నాయకులు విజయ్ మరియు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు

హైదరాబాద్ వంటగ్యాస్ బుకింగ్ గడువును తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది గ్రామీణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్ గడువును 45 రోజుల నుంచి 25 రోజులకు తగ్గిస్తున్నట్లు కేంద్రమంత్రి సురేశ్ గోపీ వెల్లడించారు. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాపై పడిన ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని గతంలో దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పు చేసింది. ఆ మార్పుల ప్రకారం రీఫిల్ బుకింగ్ మధ్య గడువు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులుగా నిర్ణయించారు. అయితే ప్రస్తుతం ఎల్పీజీ సరఫరా పరిస్థితులు మెరుగుపడటంతో పాటు రీఫిల్ పెండింగ్ బాకీలు బ్యాక్‌లాగ్ కూడా గణియంగా తగ్గడంతో ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణ ప్రాంతాలతో సమానంగా 25 రోజులకు ఒకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. తక్షణమే అమల్లోకి:అయితే దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో తీసుకువచ్చిన ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కు ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులకు భారీ ఊరటగా మారనుంది.

# బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

**మేడ్చల్** హకీంపేట్ దాటిన తర్వాత కేటీఆర్ తో పాటు హరీష్ రావు మరియు పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ప్రతి ఒక్కరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిచారు. పోలీసుల తీరుకు నిరసనగా కేటీఆర్ మరియు పార్టీ నేతలు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ గుండాలను, నగర బహిష్కరణ చేసిన రౌడీలను, పోలీసులు దగ్గరుండి కెసిఆర్ ఫామ్ హౌస్ మీదకి పంపుతున్నారు. కానీ, మా ఇంటికి నేను వెళ్తే నాతో పాటు మా పార్టీ సభ్యులను ఆపుతున్నారు. పోలీసులే దగ్గరుండి కేసీఆర్ ఇంటిపైన దాడికి తోవ చూపిస్తున్నారు. బారికేట్లు పెట్టి మరి కాంగ్రెస్ గుండాలను పంపుతున్నారు. కేసీఆర్ ఇంటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను, ఎమ్మెల్యేలను పంపిస్తున్నారు. పక్క జిల్లాల నుంచి వచ్చిన భారీ జనాలను కూడా కేసీఆర్ గారి ఇంటివరకు పంపిస్తూ మా పార్టీ నేతలను అడ్డుకుంటున్నారు. ఇదేక్కడి న్యాయం? కేసీఆర్ గారికి ఏం జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగమే తీసుకోవాలి. ఆయన ఇంటిపై ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండం అవుతదని అన్నారు.ఆ తరువాత జరిగే పరిణామాలకి బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే వహించాల్సి వస్తుంది. లక్షల మంది రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతల సమస్యగా మారకముందే పోలీసులు ప్రభుత్వానికి వంతపడడం ఆపాలి. పోలీస్ అధికారులు ఈరోజు కాంగ్రెస్ గుండాలకు దారి చూపించి తప్పుకుంటూ మంటే వదిలిపెట్టేదే లేదని అన్నారు.

# శ్రావణమాసంలో అంగన్వాడీ గుడ్ల మాయాజాలం?

- విడతలవారీగా భారీగా గుడ్ల సరఫరా.. పంపిణీలో మాత్రం అవకతవకల ఆరోపణలు
- రికార్డుల్లో పంపిణీ.. క్షేత్రస్థాయిలో కనిపించని గుడ్లు?
- 58 అంగన్వాడీ కేంద్రాల్లో అసలు ఏం జరుగుతోంది?
- ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని ప్రజా సంఘాల డిమాండ్



**సి. బెలగల్ :** సి. బెలగల్ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శ్రావణమాసం నేపథ్యంలో గుడ్ల పంపిణీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అంగన్వాడీ కేంద్రాలకు విడతలవారీగా భారీగా గుడ్లు సరఫరా అవుతున్నట్లు సంబంధిత రికార్డులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం గుడ్ల పంపిణీపై స్పష్టత లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. శ్రావణమాసంలో గుడ్లు తినడం లేదని కొందరు లబ్ధిదారులు చెబుతున్న నేపథ్యంలో, అసలు సరఫరా అయిన గుడ్లు ఎక్కడికి వెళ్తున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మండలంలో కొత్తకోట, సి. బెలగల్ సెక్టార్లు ఉండగా, మొత్తం 58 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నట్లు సమాచారం. ఈ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం కొనసాగుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గుడ్డు పౌష్టికాహారంలో ముఖ్యమైన భాగంగా పంపిణీ చేయాల్సి ఉంది.అయితే శ్రావణమాసం వచ్చేసరికి కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్ల పంపిణీ జరగడం లేదని లబ్ధిదారుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు కేంద్రాలకు విడతలవారీగా గుడ్లు సరఫరా చేసినట్లు రికార్డులు ఉండగా, మరోవైపు వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో రికార్డుల్లో ఉన్న గుడ్లు వాస్తవంగా ఎక్కడికి వెళ్లాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.హాజరు రిజిస్టర్లు తదితరాలను సమగ్రంగా పరిశీలించడంతో పాటు అవసరమైతే ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.రికార్డుల్లో గుడ్ల సరఫరా, పంపిణీ పూర్తయినట్లు ఉంటే.. వాస్తవంగా లబ్ధిదారులకు ఎంతమేర గుడ్లు అందాయి? శ్రావణమాసంలో పంపిణీ చేయని గుడ్లు ఎక్కడికి వెళ్లాయి? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్ల పంపిణీపై వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, 58 అంగన్వాడీ కేంద్రాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓల్టేజ్ సమస్యలు తీరనున్నాయి

## - గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ మంత్రి

**అమరావతి** గుంటూరు జిల్లా నంబూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ , ఎమ్మెల్యే ధూళిపాళ్ల పర్యటిం,ఆనే. రూ. 29.71 కోట్లతో నిర్మించిన 132 కేవీ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నాం. విద్యుత్ శాఖలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం రూ. 6 వేల కోట్లు ఖర్చు చేస్తోంది . కొత్తగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల ద్వారా ట్రాన్సమిషన్ లాసులు భారీగా తగ్గనున్నాయని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో సబ్ స్టేషన్ నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో విద్యుత్ సమస్యలు ఏర్పడ్డాయి . సబ్ స్టేషన్ నిర్మాణంతో స్థానికంగా వ్యవసాయ, పారిశ్రామిక విద్యుత్ అవసరాలు, లో ఓల్టేజ్ సమస్యలు తీరనున్నాయి. రానున్న రెండు నెలల్లో 8 ట్రాన్స్ కో సబ్ స్టేషన్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.

# హామీలు అమలుపరచని రేవంత్ సర్కార్ వెంటనే రాజీనామా చేయాలి

## - రోడ్డు పై బైటాయెంచి ధర్నా

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాల దహనం

**హైద్రాబాద్** హామీలు అమలుపరచని రేవంత్ సర్కార్ వెంటనే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాలతో సీతాఫల్మండి, బౌద్ధనగర్ డివిజన్ల మాజీ కార్పొ రేటర్ల ఆద్వర్యం లో సీతాపల్ మండి లో ధర్నానిర్వహించారు.దీంతోసికింద్రాబాద్..రామ్ నగర్ వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందని, అమలు కాని హామీలను ఇచ్చి తప్పుదారిలో అధికారంలోకి వచ్చింద న్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వారాసిగూడ చౌరస్తా నుండి ర్యాలీని ప్రారంభించి సీతాఫల్మండి, నామాలగుండు, సీతాఫల్మండి చౌరస్తా, వరకు కొన సాగించి అనంతరం రొడ్డు పై బైఠాయించి ధర్నా ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లు కావస్తున్నాపేదలకు ఇప్పటికీ ఆర్థిక సాయం చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాలను దహనం చేశారు. అనంతరం సికింద్రాబాద్ జీహెచ్ఎం సి కార్యలయానికి వెళ్లి కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది శైలజ,సామల హేమా సీనియర్ నాయకులు బల్ల గీత, బెజ్జంకి రాజేష్, మిట్టపల్లి బాబురావు, శైలేందర్, నారాయణ, కరాటే రాజు, సుజాత, సుమలత, ఫరీదా, లత, సులోచన, నందిత, మానస, ఆంజనేయులు గౌడ్, బస్తాన్ బాబా ఇతర నేతలు పాల్గొన్నారు

# నేత్రదాన పక్షోత్సవ ముగింపు కార్యక్రమము



**కొత్తపల్లి:** మంగళవారము జాతీయ నేత్రదానపక్షోత్సవాల ముగింపుసందర్భంగా గోకవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేత్రదాన అవగాహన కార్యక్రమము నిర్వహించారు. కంటి వైద్యులుషేక్‌షావలికార్యక్రమంలో విద్యార్థులకు నేత్రదానం ప్రాధాన్యతపైఅవగాహన కల్పించారు.ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నేత్రదానంద్వారామరణానంతరం ఇద్దరు అంధులకు చూపు కల్పించే అవకాశం ఉందని వైద్యులువివరించారు.మరణించినవ్యక్తి నుంచి వీలైనంతత్వరగా, సాధారణంగా ఆరు గంటల్లోపు కార్నియాను సేకరించడం ద్వారా చూపులేని వారికి వెలుగును అందించవచ్చని తెలిపారు.నేత్రదానం చేయడం వల్ల దాత కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆర్థిక భారంఉండదని, నేత్రాలను సేకరించే ప్రక్రియ తక్కువ సమయంలోనే పూర్తవుతుందని చెప్పారు. వయస్సుతో సంబంధం లేకుండా అనేక సందర్భాల్లోనేత్రదానంచేయవచ్చని, ప్రజలు అపోహలను వీడి నేత్రదానానికిముందుకురావాలని వైద్యులు సూచించారు.కంటి చూపు కోల్పోయిన వారికి వెలుగునుఅందించడంద్వారామరణానంతరం కూడా మరొకరి జీవితంలోవెలుగులునింపవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపైఅవగాహనపెంచుకుని, తమకుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా నేత్రదాన ప్రాధాన్యతను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి దీప నాగవేని గోకవరం వైద్య అధికారి రమ్యక్రీ ష్ణ మరియు గోకవరంపాఠశాల ప్రధానఉపాధ్యాయులు సుబ్బరాయుడు టిబి సూపర్వైజర్ రవికుమార్ఉపాధ్యాయులు, ఆరోగ్యకార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందాలి



**చిట్వేలి** ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య, ఒంటరి మహిళ, దివ్యాంగులకు పెన్షన్లను అందించాలని రాజుగుంట మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుత్తి నరసింహ మండల అధికారులకు సూచించారు. చిట్వేలి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది సహకరించి ప్రభుత్వం ఇచ్చిన గడువును ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి త్వరతగతిన కొత్త పెన్షన్ల ఆన్లైన్ విధానాన్ని అనుసరించి పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ అనిల్ కుమార్ , జనసేన నాయకులు మాదాసు నరసింహ, టిడిపి నాయకులు శివప్రసాద్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

**మేడ్చల్** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు అక్కడికి చేరుకున్నాయి. అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ మంత్రి హరీష్ రావును, ఇతర నేతలను వెంటనే విడుదల చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనరే దిగాయి. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు హోరెత్తాయి. పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని స్టేషన్ లోపలికి వెళ్లేందుకు కార్యకర్తల యత్నంతో పోలీస్ స్టేషన్ పరిసరాలు రణరంగంగా మారాయి.

# అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత కే సి ఆర్ వెంటనే రాజీనామా చేయాలి

**- గరిసెల సురేందర్ ముదిరాజ్**

**- ప్రజలు గెలిపించింది అసెంబ్లీలో ప్రశ్నించడానికి, ఫామ్ హౌస్ లో పడుకోవడానికి కాదు**




మేడ్చల్( ప్రశ్న న్యూస్ )ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజలు 10 ఏళ్లు అధికారం ఇచ్చారు, ఇప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చారు. కానీ శాసనసభ జరుగుతుంటే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. ప్రజల ఓటుకు ద్రోహం చేయడమేనని గుండ్ల పోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరిసెల సురేందర్ ముదిరాజ్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బిల్లుపై, ప్రజా సమస్యలపైచర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ మాత్రం అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.అసెంబ్లీకి రావడానికి భయం ఎందుకు అంటూ ప్రశ్నించారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా లక్షల్లో జీతం, అన్ని సౌకర్యాలు తీసుకుంటూ, అసెంబ్లీకి మాత్రం డుమ్మా కొట్టడం సరికాదు. ఇది ప్రజాధనం దుర్వినియోగమేనని తెలిపారు.అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత అవసరం తెలంగాణకు లేదని . అందుకే తన ప్రతిపక్ష పదవికి, ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేసి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని సురేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# కే సి ఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణ చెప్పాలి

**అలియాబాద్ కాంగ్రెస్ నేతల డిమాండ్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణ చెప్పాలని అలియాబాద్ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.మేడ్చల్ నియోజకవర్గం లోని అలియాబాద్ మున్సిపల్ పరిధిలో అన్య ఫంక్షన్ హాల్ లో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో , మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ఎ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం లు పాల్గొని , మాట్లాడుతూ అసెంబ్లీలో జరిగిన సంఘటన స్పీకర్ గడ్డం ప్రసాద్ ను తాతా మధు, నవీన్ కుమార్ మాట్లాడిన భాష ను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కావడంతో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని తాతా మధు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేమూరి రాంప్రసాద్ గౌడ్, ఊరడి వెంకటేష్, గుర్రం బస్వా రెడ్డి,ముద్దం ధర్మ రెడ్డి, నర్ల మల్లేష్ యాదవ్, ముద్దం వీర రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ నిమజ్జన కొలనులపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

**సహజ జలవనరుల పరిరక్షణకు ప్రాధాన్యం**

**- కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )గణేష్ నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, సజావుగా నిర్వహించడంతో పాటు సహజ జలవనరులపై ఒత్తిడిని తగ్గించే లక్ష్యంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న కృత్రిమ గణేష్ నిమజ్జన కొలనుల ఏర్పాట్లను కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీ, ఈఈ, ఈ, ఏఈ, టౌన్ ప్లానింగ్, యు బి డి రామ్‌కీ అధికారులు పాల్గొని నిమజ్జన ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు.మన్సూర్‌నగర్ బేబీ పాండ్, నాగోల్ సర్కిల్, అలాగే నాగోల్ బేబీ పాండ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, చిన్న పరిమాణంలోని గణేష్ విగ్రహాలను నిర్దేశిత కృత్రిమ నిమజ్జన కొలనుల్లోనే నిమజ్జనం చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల సహజ చెరువులు, సరస్సులపై నిమజ్జన భారం తగ్గడంతో పాటు జలవనరులు మరియు పరిసర పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.బేబీ పాండ్లలోని నీటిని పూర్తిగా తొలగించి, అడుగుభాగంలో పేరుకుపోయిన మట్టి, పూడిక మరియు ఇతర మలినాలను తొలగించి, సమగ్ర పారిశుద్ధ్య పనులు చేపట్టి తాజా నీటితో తిరిగి నింపాలని కమిషనర్ ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలకు వెళ్లే మార్గాలను సౌకర్యవంతంగా తీర్చిదిద్దడంతో పాటు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని, సిబ్బంది మరియు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిమజ్జన ప్రాంగణాల్లో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ కొనసాగించాలని కమిషనర్ స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జనం అనంతరం మిగిలే పూలు, ఇతర సేంద్రియ పూజా సామగ్రిని ప్రత్యేకంగా సేకరించి సహజ ఎరువుగా ప్రాసెస్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనానికి సంబంధించిన ఇతర వ్యర్థాలను కూడా సక్రమంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు.

# కొడుకులు పోషించడం లేదని వృద్ధురాలి ఫిర్యాదు

**త్వరగా సమస్య పరిష్కరించాలి : డిప్యూటీ సీఎం ఆదేశం**

**సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం శనివారం హియరింగ్ నిర్వహిస్తాం - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**




జగిత్యాల(ప్రశ్న న్యూస్) తనను కొడుకులు పోషించడం లేదని, తనకు న్యాయం చేయాలని మెట్పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన వృద్ధురాలు చౌటపల్లి సత్తెమ్మ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సమాచారం అందుకున్న డిప్యూటీ ముఖ్యమంత్రి సమస్యను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను ఆదేశించారు.డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సత్తెమ్మ సమస్యను సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.రాబోయే శనివారం సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి హియరింగ్ నిర్వహించి, వృద్ధురాలి సమస్యను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.చౌటపల్లి సత్తెమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు మల్లేశ్, ఉశాలు, ఒక కుమార్తె ఉన్నారని, అందరికీ వివాహాలు కాగా కుమారులిద్దరూ వేర్వేరుగా నివసిస్తున్నారని తెలిపారు. సుమారు మూడేళ్ల క్రితం ఆమె భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి సత్తెమ్మ ఒంటరిగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.భర్త జీవించి ఉన్న సమయంలో ఇద్దరు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చారని, సత్తెమ్మ పేరిట 2.15 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. భర్త మరణానంతరం తన పేరిట ఉన్న భూమిని కుమారులిద్దరూ సమానంగా పంచుకున్నారని, ఆ సమయంలో రూ.2 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారని సత్తెమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే అనంతరం హామీ మేరకు పోషణ అందకపోవడంతో తన జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో అధికారులను కోరారు. వృద్ధురాలి ఫిర్యాదును సానుకూలంగా పరిశీలించి, సీనియర్ సిటిజన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం హియరింగ్ నిర్వహించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# 22-ఏ భూ సమస్యపై చర్చకు భయమేనా?

**కాంగ్రెస్-బీఆర్ఎస్ సభలో డ్రామా..**

**జనసేన నేతల అరెస్టులు పిరికిచర్య**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) 22--ఏ భూముల సమస్యపై అసెంబ్లీలో చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం విమర్శల పేరుతో నాటకానికి తెరతీశాయని జనసేన తెలంగాణ శాఖ ఆరోపించింది. సభా సమయాన్ని వ్యక్తిగత విమర్శలకు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన జనసేన శ్రేణులను అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని పేర్కొంది.ఈ మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే అసెంబ్లీలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నట్లు వ్యవహరించారని ఆరోపించింది. 22--ఏ భూముల సమస్యతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు వంటి అంశాలపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శించింది.

### శాంతియుత నిరసన.. అరెస్టులు

ప్రజా ప్రతినిధులు వ్యక్తిగత దూషణలకు దూరంగా ఉండి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ సమీపంలో నిరసన చేపట్టారని పార్టీ తెలిపింది. 22--ఏ నిబంధనను రద్దు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి నేమూరి శంకర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పార్టీ పేర్కొంది. మీడియా కోఆర్డినేటర్ దుంపటి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులను గన్‌పార్క్ వద్ద అదుపులోకి తీసుకుని మెహదీపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపింది.పలువురు నాయకుల అదుపులోకియడమా రాజేష్, పసుతుల జైరామ్, దుర్గాప్రసాద్, చిరాగ్ ప్రజీత్‌గౌడ్, మండపాక కావ్య, అనుపమ కొల్లి, మహేష్, ప్రవీణ్, హరి నాయక్, జైసింహ, కిరణ్, కార్తీక్, కొంగరి సాయి, మాధవరెడ్డి, గౌతమ్, వెంకట్ రమేష్, వెంకటేష్ ముదిరాజ్, జానీ, ప్రసాద్, ప్రవీణ్ సాహు, దయానంద్, అక్షయ్‌కుమార్, కౌశిక్, నల్ల సురేష్‌రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అరెస్టు చేసినట్లు జనసేన వెల్లడించింది.ప్రేమ్‌గాంధీ, హైందవి రెడ్డి, మీసాల శ్రీనివాసరావు, శ్రీధర్‌శర్మ, రాంబాబు పైడిపల్లి, శోభనబాబు, అజయ్‌కుమార్, ముజఫర్‌అలీ, పద్మజ, వెంకటలక్ష్మి, భవ్యరెడ్డి, రేఖ, సందీప్, వెంకటేష్, విజయ్‌కుమార్, బ్రహ్మాజీ పంజా, కేసన త్రిమూర్తులు, రవీంద్ర చౌహాన్, శివ నాగేశ్వరరావు తదితరులు కూడా అరెస్టయినట్లు పార్టీ తెలిపింది.

# లండన్ కొలువు పేరుతో కొల్లగొట్టారు

**యూట్యూబ్ ప్రచారంతో నిరుద్యోగులకు వల.. లక్షల్లో వసూళ్లు**

**నకిలీ నియామక పత్రాలతో నమ్మబలికినట్లు ఆరోపణలు**

**లుకౌట్ నోటీసుల నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో యూట్యూబర్ నందన అరెస్టు**

**క్రైమ్ నం. 515/25లో కీలక మలుపు..**

**మరికొందరి పాత్రపై పోలీసుల ఆరా**




ఇబ్రహీంపట్నం(ప్రశ్న న్యూస్) లండన్‌లో ఉద్యోగం.. భారీ జీతం.. వీసా సులభంగా ఇప్పిస్తాం.. విదేశాలకు వెళ్లి జీవితాన్ని మార్చుకోవాలనే నిరుద్యోగుల ఆశలను లక్ష్యంగా చేసుకుని సాగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మోసపూరిత వ్యవహారంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని లండన్ ఉద్యోగాల పేరుతో ప్రచారం చేసి, పలువురి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేసినట్లు నమోదైన కేసులో ప్రముఖ యూట్యూబర్ రామా నందనను శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 515/25 దర్యాప్తులో భాగంగా లుకౌట్ నోటీసుల నేపథ్యంలో ఆమెను పట్టుకున్నట్లు సమాచారం. అనంతరం

# మట్టి గణపతికే మంగళం!

**వినాయక మండపాలకు ఇక సింగిల్ విండో అనుమతులు**



తిరుపతి (ప్రశ్న న్యూస్) వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపునిచ్చారు. మట్టి గణపతులను పూజించి.. పర్యావరణాన్ని కాపాడే ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి నష్టం కలగకుండా, సహజసిద్ధమైన మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ఇందిరామైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాల అనుమతుల మంజూరు హెల్ప్‌లైన్ సెంటర్‌ను మంగళవారం కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు మండపాల నిర్వాహకులకు అనుమతి ధ్రువపత్రాలను అందజేశారు.

### అన్నీ ఒకేచోట..

వినాయక చవితి మండపాల ఏర్పాటుకు వివిధ ప్రభుత్వ విభాగాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సింగిల్ విండో విధానంలో ఒకే కేంద్రం ద్వారా అనుమతులు అందించేలా ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. నిర్వాహకులు తప్పనిసరిగా ఈ కేంద్రం ద్వారా అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు.నిమజ్జన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నగరంలో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తిభావంతో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు ఆర్.సి. మునికృష్ణ, నవీన్‌కుమార్‌రెడ్డి, గుండాల గోపీనాథ్, మాంగాటి గోపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉల్లి ధరకు కళ్లెం

**కిలో రూ.32కే.. పప్పు, పామాయిల్ రాయితీపై**

**115 రైతుబజార్లు, మొబైల్ కౌంటర్లలో విక్రయాలు: మంత్రి మనోహర్**



అమరావతి(ప్రశ్న న్యూస్) నిత్యావసరాల ధరల పెరుగుదల నేపథ్యంలో సామాన్యులకు ఊరట కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే వారం నుంచి కిలో ఉల్లిని రూ.32కే విక్రయించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 115 రైతుబజార్లతోపాటు మొబైల్ కౌంటర్ల ద్వారా ఉల్లిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.కేంద్ర పౌరసరఫరాల శాఖ, ఎన్‌సీసీఎఫ్ అధికారులతో ఢిల్లీలో జరిగిన సమావేశాల్లో రాయితీపై ఉల్లి, కందిపప్పు, పామాయిల్ అందించేందుకు సానుకూల స్పందన లభించిందన్నారు.

### 1.46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

రాయితీపై 1.20 లక్షల మెట్రిక్ టన్నుల కందిపప్పు, 86,400 కిలో లీటర్ల పామాయిల్‌ను చౌకధరల దుకాణాల ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బహిరంగ మార్కెట్ ధరల కంటే సుమారు 30 శాతం తక్కువకు నిత్యావసరాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### 10 శాతం నూకలు.. దేశవ్యాప్తంగా

చౌకధరల దుకాణాల్లో పంపిణీ చేసే బియ్యంలో నూకలను 10 శాతానికి తగ్గించే విధానాన్ని రాష్ట్రంలో పైలట్‌గా విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేసిన ఈ విధానాన్ని వచ్చే నెల నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు కేంద్రం నిర్ణయించిందన్నారు.

### 38 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

వచ్చే ఖరీఫ్‌లో 35 నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన సరుకులను తక్కువ ధరలకు అందించేందుకు 1,000 'మీ మార్టులను' ఎన్‌సీసీఎఫ్‌తో అనుసంధానం చేస్తున్నట్లు వెల్లడించారు.

# బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

**తిరుపతిలో పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు, పెద్ద తెరలపై వాహనసేవల వీక్షణ**



తిరుపతి(ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుపతిలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ, జిల్లా యంత్రాంగం, పోలీసు, మున్సిపల్, రవాణా, ఆరోగ్య శాఖలు సమన్వయంతో కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, టీటీడీ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆయన తిరుపతిలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.

### రద్దీకి తగ్గట్టు తక్షణ నిర్ణయాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున తిరుపతిలోనే వివిధ ప్రాంతాల్లో పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు ఈవో తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శన అనుభూతి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజులుగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1 నుంచి మంగళవారం వరకు జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందనే విషయాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశామని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, జ్ఞానోదయం కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళా ఎమ్మెల్యేలపై అనుచితంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### హామీలు అమలు చేసి చూపించాలి

ఇచ్చిన హామీలను అమలు చేస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని, దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేసి చూపించాలని తోట ఆగయ్య సవాల్ చేశారు. వారం రోజుల పాటు నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని తెలిపారు. అసెంబ్లీకి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రాకుండా అడ్డుకోవడం, పోలీసులు పాశవికంగా వ్యవహరించడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరు సిగ్గుచేటని, హేయమైనదని విమర్శించారు. అసెంబ్లీ తీరు కౌరవుల సభను తలపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.కేసీఆర్‌ను చావాలని కోరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేసీఆర్‌పై ఈగ వాలినా తెలంగాణ సమాజం ఊరుకోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మండలాల పార్టీ అధ్యక్షులు, సెస్ డైరెక్టర్లు, ప్యాక్స్ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ కల్పిస్తున్న పోలీసులపైనే బీఆర్ఎస్ దాడులు

**గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి**

**తాతా మధుసూదన్ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి**

**- తూంకుంట నర్సారెడ్డి**




గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) ప్రజాప్రతినిధులు, సమాజానికి రక్షణ కల్పిస్తున్న పోలీసులపైనే బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ వద్ద ఇటీవల జరిగిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని విమర్శించారు.ఎర్రవల్లి శివారులో జరిగిన తొక్కిసలాటలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తూంకుంట నర్సారెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు కేసీఆర్ ఆదేశాలతోనే చేశారంటూ ఆరోపించిన ఆయన, తాతా మధుసూదన్ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫామ్‌హౌస్ వద్ద డప్పు మోతలతో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నర్సారెడ్డి తెలిపారు. ఇప్పటికైనా కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడంతో పాటు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని కోరారు.

# జీడిమెట్ల అన్ష్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**పీసీపీఎన్‌డీటీ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**భ్రూణ లింగ నిర్ధారణ ద్వారా ఆడ శిశువులపై వివక్ష, దోపిడీకి పాల్పడితే ఉపేక్షించేది లేదు : డాక్టర్ కె. ఆనంద్**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )రాష్ట్ర స్థాయి పీసీపీఎన్‌డీటీ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో గుర్తించిన నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ జోడిమెట్ల ఎక్స్ రోడ్, పోచారం ప్రాంతంలోని అన్ష్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న పీసీపీఎన్‌డీటీకి సంబంధించిన చట్టబద్ధమైన రికార్డులు, నెలవారీ నివేదికలు, తప్పనిసరి రిజిస్టర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, నిర్దేశిత ప్రమాణాలు, ప్రోటోకాల్స్ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రం నిబంధనల ప్రకారం పనిచేస్తున్నదా, రిజిస్ట్రేషన్ చెల్లుబాటు, తప్పనిసరి రికార్డుల నిర్వహణతో పాటు పీసీపీఎన్‌డీటీ చట్టం, నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. ఆనంద్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు లింగాన్ని నిర్ధారించి వెల్లడించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, తద్వారా ఆడ శిశువులపై వివక్ష, భ్రూణహత్యలకు దారితీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. వైద్య సేవలను ఆసరాగా చేసుకుని ప్రజలను, ముఖ్యంగా మహిళలను దోపిడీ చేసే విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పీసీపీఎన్‌డీటీ చట్టంలోని అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలు, ప్రోటోకాల్స్‌ను ప్రతి రిజిస్టర్డ్ కేంద్రం తప్పనిసరిగా పాటించాలని డాక్టర్ కె. ఆనంద్ సూచించారు. ప్రజా ప్రయోజనాలను కాపాడటం, లింగ వివక్షను అరికట్టడం, ఆడ శిశువుల రక్షణకు భరోసా కల్పించడం లక్ష్యంగా జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్ట అమలుపై నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీలో సీఐఏ /పీసీపీఎన్డీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, డిప్యూటీ డెమో వసంత రెడ్డి పాల్గొన్నారు.

# స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**



ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్)తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఎమ్మెల్సీ తాతా మధు దుర్భాషలాడారంటూ ఆరోపిస్తూ, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టి, అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకుల అహంకారం మితిమీరిపోయిందని సూడిద రాజేందర్ విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదని అన్నారు. స్పీకర్‌పై చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు తాతా మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సమయంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై దిష్టిబొమ్మను లాక్కునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, నాయకులు షేక్ గౌస్, సద్ది లక్ష్మారెడ్డి, బాపురెడ్డి, గిరిధర్‌రెడ్డి, చరణ్‌గౌడ్, మధు, శ్రీనివాస్‌రెడ్డి, మరి శ్రీనివాస్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుపతిగౌడ్, సంతోష్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, మల్లారెడ్డి, నందికిషన్, రాజిరెడ్డి, శ్రీకాంత్, దేవానందం, చెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం

**అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు**

**అనుభవజ్ఞులైన వైద్యులను సంప్రదించాలి : డాక్టర్ పద్మాజ్యోతి**

**కిమ్స్--సన్‌షైన్ ఆస్పత్రి, గజ్వేల్ ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం**




గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అనుభవజ్ఞులైన వైద్యులను సంప్రదించి సకాలంలో తగిన చికిత్స పొందాలని గజ్వేల్ ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ పద్మాజ్యోతి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను చేరువ చేయడంలో ఉచిత వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని సమీకృత కూరగాయల మార్కెట్ వద్ద కిమ్స్--సన్‌షైన్ ఆస్పత్రి, గజ్వేల్ ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ పద్మాజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డాక్టర్ నరేష్‌బాబు, డాక్టర్ పెంటాచారి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఖరీదైన వైద్య సేవలు పొందలేని గ్రామీణ ప్రాంతాల పేదలకు ఇలాంటి శిబిరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు.కిమ్స్--సన్‌షైన్ ఆస్పత్రి బాధ్యులు డాక్టర్ నివేదిత సాయిచంద్ర మాట్లాడుతూ తమ ఆస్పత్రి వైద్య బృందం, గజ్వేల్ ఐఎంఏ వైద్యుల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 300 మంది ప్రజలు వైద్య పరీక్షలు, చికిత్సలు పొందారు. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కఠిన చర్యలు

**ప్రజలు సంయమనం పాటించాలి: ఎస్సై రమేష్**



ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్)ప్రజలు సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, రాజకీయంగా ఉద్రిక్తతలకు దారితీసేలా, ప్రజల్లో ఆందోళన కలిగించే విధంగా ఉన్న ఫేక్ మెసేజ్‌లు, వీడియోలను ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఎవరూ పోస్ట్ చేయరాదని, ఇతరులకు ఫార్వర్డ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు.తప్పుడు, రెచ్చగొట్టే సమాచారాన్ని పోస్ట్ చేయడంతో పాటు ఫార్వర్డ్ చేసే వారిపైనా, సంబంధిత గ్రూప్ అడ్మిన్‌లపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మి ఇతరులకు పంపకుండా, దాని వాస్తవికతను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని తెలియజేశారు.పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున అనుమతులు తప్పనిసరి, ప్రస్తుతం పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున పోలీసు అధికారుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్సై రమేష్ తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందుగా పోలీసు శాఖకు సమాచారం అందించి అవసరమైన అనుమతులు తీసుకోవాలని సూచించారు.

### గణేష్ ఆగమన్ పేరుతో డీజేలకు అనుమతి లేదు

రానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో గణేష్ ఆగమన్ కార్యక్రమాల పేరుతో డీజేలు ఏర్పాటు చేయరాదని ఎస్సై స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు నిర్వహించినా, ఇతర శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలందరూ ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా సంయమనం పాటించాలని, పరస్పర సామరస్యాన్ని కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై రమేష్ కోరారు.

# పాలిటెక్నిక్ కాలేజీల భూములపై కన్ను

**‘శక్తి’ పేరుతో విలీనం.. పీపీపీ విధానంలోకి తీసుకెళ్లే కుట్ర**

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?**

**బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ‘శక్తి’ పేరుతో ఇతర శాఖల్లో విలీనం చేసి, అనంతరం పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ ) విధానంలోకి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేసిన ప్రభుత్వం.. సాంకేతిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బీజేపీ నాయకుల పర్యటన

మంగళవారం మేడ్చల్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏనుగు సుదర్శన్ రెడ్డి బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకులు బండారి పవన్ రెడ్డి, జిల్లా నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్ తదితర నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల పరిస్థితులు, విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విలీనం అంశంపై వారు చర్చించారు.

### 54 పాలిటెక్నిక్ కళాశాలలపై ప్రభుత్వం దృష్టి

ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 54 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల భూములపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. సాంకేతిక విద్యాశాఖ పరిధిలో కొనసాగాల్సిన పాలిటెక్నిక్ కళాశాలలను ‘శక్తి’ పేరుతో పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలోకి తీసుకెళ్లే ప్రయత్నాలను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.
ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటి నిర్వహణను ప్రైవేట్ రంగానికి అప్పగించే దిశగా అడుగులు వేయడం సరికాదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడమే ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

### బీటెక్‌లో చేరే అవకాశాలు దెబ్బతినే ప్రమాదం

పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న విద్యా అవకాశాలు, ముఖ్యంగా డిప్లొమా అనంతరం బీటెక్ రెండో సంవత్సరంలో చేరే అవకాశాలు భవిష్యత్తులో దెబ్బతినే ప్రమాదం ఉందని సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా తీసుకునే ఏ నిర్ణయమైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

### విద్యార్థులను ‘స్కిల్డ్ లేబర్’కే పరిమితం చేస్తారా?

ఉన్నత విద్యా వ్యవస్థ నుంచి కార్మిక శాఖ పరిధిలోకి విలీనం చేయాలనే ప్రతిపాదనపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొందని ఆయన తెలిపారు. ఈ విధానం వల్ల తమను కేవలం ‘స్కిల్డ్ లేబర్’గా మాత్రమే ప్రభుత్వం పరిగణిస్తున్నట్టుగా విద్యార్థులు భావిస్తున్నారని అన్నారు.
విద్యార్థుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని, వారి ఉన్నత విద్యా అవకాశాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ నిర్ణయాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుంది

పాలిటెక్నిక్ కళాశాలల విలీనం, ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న యువత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తన నిర్ణయాలను పునఃపరిశీలించాలని కోరారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను మరింత బలోపేతం చేసి, మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, వంశీధర్ రెడ్డి, రాఘవ రెడ్డి, ఎల్లంపేట మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కంచుకట్ల మహేష్, మేడ్చల్ డివిజన్ కార్యదర్శి బండి విష్ణుమూర్తి గౌడ్, శ్రీపాల్ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) విశ్వవ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా ఘనపూర్ లోని మెడిసిటి కాలేజి ఆఫ్ ఫిజియోథెరపీ వారు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముందుగా పిజియోథెరపీ చదువుతున్న విద్యార్థులకు పలు రకములైన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కొనసాగింపుగా మంగళవారం ఉదయం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అకాడమిక్ డైరెక్టర్ డా. సి మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో డా. సి మల్లికార్జున రెడ్డి తో పాటూ డా. మహమ్మద్ రఫి, ప్రన్సిపల్, మెడిసిటి కాలేజీ ఆప్ పిజియోథెరపీ డా. మహమ్మద్ రఫి,- డా. రమేష్ రెడ్డి, డైరెక్టర్ రీసెర్చి, షేర్ ఇండియా – డా. రమేష్ రెడ్డి హెడ్, ఆర్థోపెడిక్ విభాగం, మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హెడ్ ఆర్థోపెటిక్ విభాగండా రామ్ కళ్యాణ్, మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ హైమావతి పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ముందుగా షేర్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక వైద్య శాస్త్రంలో పిజియోథెరపీ యొక్క ప్రాధాన్యతను వివరించారు. పలు వ్యాధులకు చికిత్స అందించిన తర్వాత పిజియోథెరపీ ద్వారా సదరు రోగి శారీరకంగా సాధారణ స్థితికి చేరుకోవడానికి దోహదం పడుతుందని చెప్పారు.

అనంతరం మెడిసిటి కాలేజీ ఆప్ పిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం యొక్క థీమ్ ను తెలియజేస్తూ గత నాలుగు సంవత్సరములుగా పలు అంటు వ్యాధులు కాని వ్యాధుల చికిత్సలో పిజియోథెరపీ పోషించే కీలక పాత్రపై ప్రత్యేక అవగాహన కలిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సి మల్లికార్జున రెడ్డి, అకడమిక్ డైరెక్టర్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ తో పాటూ పాటూ డా. మహమ్మద్ రఫి, ప్రన్సిపల్, మెడిసిటి కాలేజీ ఆప్ పిజియోథెరపీ – డా. రమేష్ రెడ్డి, డైరెక్టర్ రీసెర్చి, షేర్ ఇండియా -- డా రామ్ కళ్యాణ్, హెడ్, ఆర్థోపెడిక్ విభాగం, మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు ప్రొఫెసర్ యస్ హైమావతి, ప్రిన్సిపల్, మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ మరియు కళాశాలకు చెందిన అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థి విద్యార్థిణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కళ్యాణమండపం దర్శకుడి తదుపరి చిత్రం ప్రారంభం




"ఎస్ఆర్ కళ్యాణమండపం" చిత్రంతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించి దర్శకుడిగా ప్రతిభ చాటుకున్న డైరెక్టర్ శ్రీధర్ గాదె మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. శ్రీ ఐశ్వర్య లక్ష్మి మూవీస్ బ్యానర్ పై ఆది సాయి కుమార్ తో చుట్టాలబ్బాయ్ వంటి ఫ్యామిలీ మూవీ, ఆనంద్ దేవరకొండతో "హైవే" వంటి యూనిక్ థ్రిల్లర్ మూవీని నిర్మించిన ప్రొడ్యూసర్ వెంకట్ తలారి తమ ప్రొడక్షన్ నెం.3గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో "కమిటీ కుర్రోళ్లు" మూవీ ఫేమ్ ఈశ్వర్ రాచి రాజు హీరోగా నటిస్తుండగా, నందు, లిఖిత హీరోయిన్స్ గా నటిస్తున్నారు. పూజిత పొన్నాడ, సింధు కాసారం ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా పూజా కార్యక్రమాలతో హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకులు కోదండరామిరెడ్డి క్లాప్ ఇచ్చి, దర్శక నిర్మాతలకు స్క్రిప్ట్ అందజేశారు. దర్శకుడు వీరభద్రం చౌదరి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని డైరెక్టర్ కోదండ రామిరెడ్డి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే హారర్ చిత్రమిది. ఈ సినిమాను సరికొత్త కథా కథనాలతో దర్శకుడు శ్రీధర్ గాదె ప్రేక్షకులకు చూపించబోతున్నారు. ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్ వినూత్నంగా ఉండి ఆసక్తి రేపుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు. నటీనటులు – ఈశ్వర్ రాచి రాజు, నందు, లిఖిత, పూజిత పొన్నాడ, సింధు కాసారం, సురేష్ గురు, రాయల్ శ్రీ, మట్టా శివకుమార్, విహా దీకొండ, సునీత మనోహర్, అమ్మ రామచంద్రయ్య, తదితరులు

## గోల్డ్‌స్పాట్.. ఓ ఎమోషనల్ లవ్‌స్టోరీ



అభిషేక్, కాజల్ చౌదరి జంటగా నటిస్తున్న ఎమోషనల్ లవ్‌స్టోరీ 'గోల్డ్ స్పాట్'. వేణు కార్తికేయన్ దర్శకుడు. రవితేజ పచ్చిపాల నిర్మాత. సోమవారం ఈ సినిమా గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. తన స్నేహితుడు రామ్ గురించి హీరోయిన్ చెబుతుండంతో గ్లింప్స్ మొదలైంది. 'అమ్మను చిన్నప్పుడే తీసుకెళ్లిపోయిన ఆ దేవుడే, నాకు రామ్‌ను పరిచయం చేశాడు' అంటూ హీరోయిన్ చెప్పడం, ఆమె అతన్ని ఎంతగా ప్రేమిస్తున్నదో తెలియజేస్తున్నది. తాజా సినిమాలు చూడండి 'మనకు జీవితంలో ఎంతోమంది పరిచయమవుతుంటారు. కానీ ఒక్కరే జీవితంగా మారిపోతారు..' అంటూ హీరోయిన్ చెప్పే డైలాగ్ హార్ట్ టచింగ్‌గా ఉంది. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' ఫేం దుష్యంత్ కటికనేని ఈ చిత్రానికి కథ, కథనం, సంభాషణలను అందించడం విశేషం. ఈ చిత్రానికి కెమెరా: మహీరెడ్డి, సంగీతం: నరేన్‌రెడ్డి. సమర్పణ: విజయ్‌కృష్ణ లింగమనేని.

# యాక్షన్ మోడ్‌లో దేవరకొండ.. ఈ నెల 9న 'రణబాలి' టీజర్



అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ సినిమా షూటింగ్స్‌లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రస్తుతం ఆయన రణబాలి, రౌడీ జనార్ధన చిత్రాలు చేస్తున్న విషయం తెలిసిందే. 'రణబాలి' అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రష్మిక మందన్న కథానాయిక. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. ఈ నెల 9న ఈ సినిమా టీజర్‌ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. విజయ్ దేవరకొండ నటిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం 'రౌడీ జనార్ధన' విషయానికొస్తే.. ఈ సినిమా ఎంట్రీ సీక్వెన్స్ కోసం ప్రస్తుతం భారీ సెట్స్ వేస్తున్నారట ఈ సీక్వెన్స్‌లో విజయ్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారని తెలిసింది. విజయ్ గెటప్ కూడా కొత్తగా ఉంటుందని తెలుస్తున్నది.

ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలువనున్నదని, ఆ ఎపిసోడ్‌లో విజయ్ ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తారని మేకర్స్ చెబుతున్నారు. సీనియర్ హీరో రాజశేఖర్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దిల్‌రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్‌లో సినిమా విడుదల కానున్నట్టు వినికిడి.

# ఓటీటీకి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ .. 'పంచనామా'



భరత్ కథానాయకుడిగా ఒక తెలుగు సిరీస్ ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. 'ప్రేమిస్తే' సినిమాతో పాప్యులర్ అయిన భరత్, ఆ తరువాత తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలను ఎంచుకుంటూ వెళుతున్నాడు. అలాంటి భరత్ చేసిన వెబ్ సిరీస్ 'పంచనామా'. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన సిరీస్ ఇది. 6 ఎపిసోడ్స్ గా 'జీ 5' ద్వారా ఈ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. భరత్ ఈ సిరీస్ లో పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు. కొంతకాలం క్రితం ఒకే రోజున చనిపోయిన ముగ్గురు వ్యక్తులకు సంబంధించిన కేసుల ఫైల్ ను మూసేస్తారు. రోడ్డు ప్రమాదం కారణంగానే వాళ్లంతా చనిపోయారని భావిస్తారు. అయితే వాళ్ల కుటుంబ సభ్యులు వచ్చి చెప్పిన కథనం ప్రకారం, అవి హత్యలై ఉండొచ్చని భరత్ భావిస్తాడు. తాను రిలీవ్ తీసుకోవడానికి రెండు రోజుల సమయమే ఉంటుంది. ఈ రెండు రోజులలో ఆయన ఈ కేసులను ఎలా పరిష్కరిస్తాడు? అనేదే కథ. ఈ నెల 11వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్న ఈ సిరీస్ ను, మిద్దె విజయేంద్ర మౌళితో కలిసి ఉదయభాను నిర్మించారు. ఇతర ముఖ్యమైన పాత్రలలో, శివాజీరాజా .. రూపలక్ష్మి .. సూర్య .. రాధికప్రీతి తదితరులు కనిపిస్తారు. సాధారణంగా ఈ తరహా జోనర్ కి సంబంధించిన సిరీస్ లను తమిళ .. మలయాళ దర్శకులు చాలా ఇంట్రెస్టింగ్ గా ఆవిష్కరిస్తారు. ఇక తెలుగులో రూపొందిన ఈ సిరీస్ ఏ స్థాయిలో ఆడియన్స్ ను అలరిస్తుందనేది చూడాలి.

# మా బ్యానర్‌కు మరో హిట్ సినిమా

'హాస్యం పండించడం అంత సులువు కాదు. మా దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి ఈ విషయంలో విజయం సాధించారు. కథ చెప్పినప్పుడు ఎంత ఫన్‌గా అనిపించిందో థియేటర్‌లో సినిమా చూస్తూ కూడా అంతే నవ్వుకున్నాం. నాలుగురోజుల్లో 8.5కోట్ల వసూళ్లు వచ్చాయి' అన్నారు నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా. ఆయన నిర్మాణంలో సుమంత్‌ప్రభాస్, అనంతిక సనీల్‌కుమార్ జంటగా నటించిన 'రోమాంచకం' సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. వేణుగోపాల్ రెడ్డి దర్శకుడు. సోమవారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. 'రోమాంచకం'తో తమ బ్యానర్‌లో మరో హిట్ సినిమా చేరడం ఆనందంగా ఉందని నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా చెప్పారు. ఈ సినిమా చూస్తే ప్రతీ ఒక్కరూ మనస్ఫూర్తిగా నవ్వుకుంటారని హీరో సుమంత్ ప్రభాస్ అన్నారు. దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 'ఆర్టిస్టులందరూ సెటిల్డ్‌గా నటించారు. ప్రేక్షకులు మాకు బ్లాక్‌బస్టర్ సినిమా అందించారు. థియేటర్‌లో ఫ్యామిలీస్ అందరూ ఎంజాయ్ చేస్తుంటే సంతోషంగా అనిపించింది' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## తెలుగు సినిమాలు తమిళంలో ఆడట్లేదనడం కరెక్ట్ కాదు: హీరో కార్తీ



హైదరాబాద్‌లో జరిగిన 'సర్దార్ 2' ప్రమోషన్స్‌లో హీరో కార్తీ తెలుగు సినిమాలు మరియు ఇక్కడి ప్రేక్షకులపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని వ్యక్తం చేశారు. తమిళనాట తెలుగు సినిమాలకు ఆదరణ లేదనే వాదన సరికాదని, మంచి కంటెంట్ ఉన్న ఏ భాషా చిత్రాలనైనా కోలీవుడ్ ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని స్పష్టం చేశారు. బాహుబలి నుంచి మొన్న వచ్చిన ఆర్ఆర్ఆర్, కాంతార వరకు ఏ భాష సినిమాను అయిన బాగుంటే చూస్తారని కార్తీ తెలిపాడు. ఇక పి.ఎస్. మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సర్దార్ 2' చిత్రం సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే తన భవిష్యత్తు ప్రాజెక్ట్‌ల గురించి మాట్లాడుతూ, త్వరలో దర్శకుడు కళ్యాణ్ శంకర్‌తో కలిసి ఒక స్ట్రైట్ తెలుగు సినిమా చేయబోతున్నట్లు కార్తీ అధికారికంగా ప్రకటించారు. ఆ సినిమా ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని, తన సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకుల రుణం తీర్చుకోలేనని తెలిపారు. 'ఖైదీ', 'సర్దార్' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో బలమైన మార్కెట్ ఏర్పరుచుకున్న కార్తీ, 'సర్దార్ 2'తో మరో భారీ విజయాన్ని అందుకుంటామనే పూర్తి ధీమాను వ్యక్తం చేశారు.

# 'పార్ట్ టైమర్స్' సిరీస్ రివ్యూ!

ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పైకి థ్రిల్లర్ నేపథ్యంలోని కథలు ఎక్కువగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అడపాదడపా మాత్రం యూత్ ను దృష్టిలో పెట్టుకుని రూపొందే సిరీస్ లు ఓటీటీ ట్రాక్ పై ప్రత్యక్షమవుతున్నాయి. అలా నిర్మితమైన సిరీస్ గా 'పార్ట్ టైమర్స్' కనిపిస్తుంది. తనూజ – జ్ఞానేశ్వరి కాండ్రేగుల ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్ నుంచి, 8 ఎపిసోడ్స్ అందుబాటులో వచ్చాయి. సంపత్ కుమార్ తోట దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఎలా ఉందనేది ఇప్పుడు చూద్దాం.తేజు (జ్ఞానేశ్వరి) శ్రీమంతుల కుటుంబానికి చెందిన అమ్మాయి. ఆమె తండ్రికి చాలా బిజినెస్ లు ఉంటాయి. కానీ తన కాళ్లపై తాను నిలబడాలనే ఉద్దేశంతో .. తనకి నచ్చినట్టుగా స్వేచ్ఛగా ఉండాలనే ఆలోచనతో ఆమె ఒక ఫ్లాట్ లో రెంట్ కి ఉంటుంది. క్యాబ్ నడుపుతూ తనకి ఖర్చులకి తగిన డబ్బును సంపాదించుకుంటూ ఉంటుంది. ఆవేశం .. లెక్కలేనితనం ఎక్కువ. అందువలన ఆ కమ్యూనిటీలో ఎవరికి కూడా ఆమె అంటే పడదు. అలాంటి తేజుతో ఫ్లాట్ షేర్ చేసుకోవడానికి సింధు (తనూజ) వస్తుంది. సింధు తండ్రి లేని అమ్మాయి. తల్లితో కలిసి బాబాయ్ ఇంట్లో ఉంటూ ఉంటుంది. క్రమశిక్షణ పేరుతో బాబాయ్ ఆమెను ఇబ్బందిపెడుతూ ఉంటాడు. అంతేకాదు బంధువైన నవీన్ తో ఆమె పెళ్లి జరిపించడానికి ప్రయత్నాలు చేస్తుంటాడు. అది ఇష్టం లేని సింధు, ఆఫీసుకు దగ్గరగా ఉంటుందనే ఉద్దేశంతో రెంట్ కి దిగుతుంది. అయితే గతంలో సింధుతో జరిగిన గొడవను మనసులో పెట్టుకున్న తేజు, ఆమెతో కోపంగా ఉంటుంది. ప్రతి చిన్న విషయానికి సీరియస్ అవుతూ ఇబ్బంది పెడుతూ ఉంటుంది.సింధుని తేజు ఇబ్బంది పెడుతుందని గ్రహించిన కమ్యూనిటీ వాళ్లు, సింధును సపోర్ట్ చేయడం మొదలుపెడతారు. అదంతా సింధు చేయిస్తోందనే ఉద్దేశంతో ఆమెపై తేజు మరింత కోపాన్ని పెంచుకుంటుంది. కెరియర్ పరంగా ఇద్దరూ ఇబ్బందులలోనే ఉంటారు. ఆ పరిస్థితి నుంచి బయటపడటం కోసం వాళ్లు ఏం చేస్తారు? ఆ ప్రయత్నాలు ఫలిస్థాయా? వాళ్ల జీవితాలలో కొత్తగా చోటుచేసుకునే మలుపులు ఎలాంటివి? అనేది మిగతా కథ.కలవారి కూతురైన తేజు పంతానికిపోయి ఇంట్లో నుంచి



బయటికి వెళ్లిపోయి స్వేచ్ఛగా బ్రతుకుంటూ ఉంటుంది. సమస్యలను .. సవాళ్లను ఎదుర్కోవడానికి ఆమె సిద్ధంగా ఉంటుంది. ఇక పేదింటి అమ్మాయి అయిన సింధు, తనకి ఇష్టం లేని పెళ్లి సంబంధం నుంచి తప్పించుకోవడం కోసం బయటికి వస్తుంది. జీవితంలో తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఇద్దరికీ ఉంటుంది. భిన్నమైన స్వభావాలను కలిగిన ఇద్దరు అమ్మాయిల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. ఒక వైపున తేజు ఆమె ఫ్రెండ్ సర్కిల్. మరో వైపున సింధు ఫ్రెండ్స్ .. అపార్టుమెంటులో కమ్యూనిటీ వాళ్ల గొడవలు. ఇలా ఈ మూడు వైపుల నుంచి వినోదాన్ని రాబట్టడానికి దర్శకుడు తనవంతు ప్రయత్నం చేశాడు. ఇక క్రమశిక్షణ పేరుతో బాబాయ్ చేసే హడావిడి .. 'మాకున్నంతలో' అంటూ తేజు తండ్రి మేనరిజంతో కాస్త హాస్యాన్ని పండించడానికి దర్శకుడు గట్టిగానే కష్టపడ్డాడు. అయితే ఈ కామెడీ కాస్తయినా వర్కౌట్ అయిందా అంటే కాలేదనే చెప్పాలి.సింధు పాత్ర వైపు నుంచి చూసుకుంటే, ఆమె ఆఫీస్ కి సంబంధించిన వ్యవహారాలు అంత ఇంట్రెస్టింగ్ గా అనిపించవు. అలాగే కెరియర్ పరంగా తేజుకి ఎదురైన సంఘటనలు కూడా అంత ఎఫెక్టివ్ గా అనిపించవు. ఇద్దరికి సంబంధించిన ట్రాకులు చాలా సాదాసీదాగానే సాగిపోతూ ఉంటాయి. ఈ రెండు పాత్రల చుట్టూ ఉండే మిగతా పాత్రలు కూడా ఎంటర్టైన్ చేయలేకపోయాయి. ప్రధానమైన పాత్రలు .. వారి కుటుంబ నేపథ్యాల చుట్టూనే ఈ కథ తిరుగుతూ వెళుతుంది. ఈ ఎనిమిది ఎపిసోడ్స్ లోని కథను ఫాలో అవుతూ వెళితే బలమైన సన్నివేశాలు పడలేదనే అనిపిస్తుంది. కనెక్ట్ అయ్యే ఎమోషన్స్ లేకపోగా, నవ్వించడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడం కనిపిస్తుంది. కథ కూడా ఎపిసోడ్ ఎపిసోడ్ కి ప్రభావాన్ని పెంచకపోగా, అక్కడక్కడే తిరుగుతున్నట్టుగా ఉంటుంది. ఇక ముమ్మందు పుంజుకుంటుందేమో చూడాలి.ప్రధానమైన పాత్రలను పోషించిన ఆర్టిస్టులంతా బాగానే చేశారు. వివేక్ ఫొటోగ్రఫీ .. భరత్ మంచిరోజు సంగీతం .. తార చంద్రశేఖర్ రెడ్డి ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. ఇంకా మిగతా ఎపిసోడ్స్ రావలసి ఉంది గనుక, ఆ ఎపిసోడ్స్ లో కథ ఎలాంటి మలుపులు తీసుకుంటుందనేది తెలియాలంటే వెయిట్ చేయాలి.

## అన్నయ్యలను ఎక్స్ఛేంజ్ చేసుకుందామా కార్తీ?.. సర్దార్ 2 ప్రమోషన్స్‌లో మంచు మనోజ్!



సర్దార్ 2: సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో కార్తీ, విలక్షణ నటుడు ఎస్.జె. సూర్యలతో కలిసి మంచు మనోజ్ చేసిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ ఇంటర్వ్యూలో సూర్య, కార్తీల మధ్య ఉన్న అన్నదమ్ముల అనుబంధం గురించి చర్చిస్తుండగా మంచు మనోజ్ చేసిన సరదా వ్యాఖ్యలు అందరినీ నవ్వించాయి. సూర్య తన తమ్ముడు కార్తీని ఎంత అపురూపంగా చూసుకుంటారో చెప్తున్న సమయంలో, మనోజ్ స్పందిస్తూ అన్నదమ్ముల బంధంపై సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా మనోజ్ నవ్వుతూ.. "సరే, మీ అన్నయ్యను (సూర్య) తీసుకొని నా అన్నయ్యను (విష్ణు) ఇస్తావా?" అంటూ కార్తీని ఫన్నీగా ఒక డీల్ అడిగారు. మనోజ్ చేసిన ఈ సరదా కామెంట్‌కు కార్తీ ఒక్కసారిగా నవ్విస్తూ డీల్ అనడంతో అక్కడ ఒక్కసారిగా నవ్వులు పూశాయి. పి.ఎస్. మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సర్దార్ 2' సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

## భద్రత, బందోబస్తు ఏర్పాట్లకు ముందస్తు సమాచారం తప్పనిసరి

### మెదక్ జిల్లా ఎస్పీ. డి . వి. శ్రీనివాస రావు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని కోరారు. మండపాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయడం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాట్లు సులభతరం అవుతాయని తెలిపారు.ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదుకు ఎలాంటి రుసుము లేదని పేర్కొన్నారు. నిర్వాహకులు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా http://police-portal.tspolice.gov.in/index.htm వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి, దరఖాస్తును సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు అందించాలని సూచించారు.మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటి డ్రమ్ములు, ఇసుకను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

మండపాలు, శోభాయాత్రల్లో డీజేలు, టపాసులు వినియోగించరాదని, ఇతరుల మనోభావాలను కించపరిచే నినాదాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# మతిస్థిమితం లేని బాలికను

## తల్లితండ్రుల ఆచూకీ తెలుసుకొని అప్పగించిన

### జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ ల్లగొండా జిల్లా, మునుగోడు మండలానికి చెందిన దంపతులకు చెందిన మతి స్తిమితం లేని అమ్మాయి గత 11 సంవత్సరాల క్రితం ఇంటి నుండి తప్పిపోయి మెదక్ జిల్లా బేతాని సంరక్షణ ఆశ్రమంలో గత 11 సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతుందని వివరించారు.అమ్మాయికి ఆధార కార్డు లేకపోవడం తో అమ్మాయికి ఆధార కార్డు చేపించే ప్రయత్నంలో చాలా సార్లు రిజెక్టు కావడం జరిగినది. అమ్మాయిని మాదాపూర్ లోని ఆధార సెంటర్ లో నమోదు చేయగా ఆధార నెంబర్ రావడంతో దాని ఆధారంగా తల్లితండ్రుల ఆచూకి కనిపెట్టి వారిని పిలిపించి అమ్మాయిని తమ తల్లితండ్రులకు అప్పగించడం జరిగినది ఇట్టి విషయం పై తల్లి తండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, నాగరాజు, శ్రీనివాస్, సరిత మంజుల మరియు బేతాని ఆశ్రమ సోషల్ వర్కర్ వీరబాబు పాల్గొనడం జరిగినది.

# హద్దు మీరుతున్న నిరసనలు

## త్రుటిలో ఎస్ఐకి తప్పిన ప్రమాదం



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్వీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రేవంత్ రెడ్డి, వీర్ల శంకర్, వేముల వీరేశం దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు ప్రభుత్వ విధానాలు, ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు.

దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసన కార్యక్రమం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. దగ్ధమవుతున్న దిష్టిబొమ్మ మంటలు ఆర్పే క్రమంలో తోపులాటలో దిష్టిబొమ్మను తీసుకోవడానికి యత్నించిన దిష్టిబొమ్మలో పెట్టిన టపాసులు ఒకేసారి పేలడంతో ఎస్సై ఎన్ రమేష్ వెనుకకు పడబోయి నిలదొక్కుకున్నాడు. ఈ నిరసనలు ఏమో కానీ, పోలీసులకు మాత్రం ప్రాణ సంకటంగ మారడంతో స్థానికంగా చూస్తున్న ప్రజలు ఇవేం నిరసనలో తలలు పగిలేలా ఉన్నాయి, ప్రాణాలు పోయేటట్లు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట సీఐ, ఎస్ఐలు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. నిరసనకారులను శాంతింపజేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## ఎమ్మెల్యే ఈర్ల శంకర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మృతి చెందాలని వ్యాఖ్యలు చేసిన శాసనసభ్యులు ఈర్ల శంకర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు ఎస్పీ మహేష్ బి. గీతేకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్‌పై ఎమ్మెల్యే ఈర్ల శంకర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి మరో ప్రజా నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్నందున పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సమర్పించిన ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కన్నీరు.. తెలంగాణ సమాజం తలదించుకునే ఘటన!

### చట్టసభ గౌరవాన్ని దిగజార్చే మాటలు బాధాకరం
### కేసీఆర్ స్పందించి సభకు క్షమాపణ చెప్పాలి
### మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజ్ ఆవేదన



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ప్రజాస్వామ్యానికి దేవాలయంగా భావించే శాసనసభలో అత్యున్నతమైన స్పీకర్ పదవిని కించపరిచేలా వ్యాఖ్యలు రావడం అత్యంత బాధాకరమని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజ్ ఆవేదన వ్యక్తం చేశారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శాసనసభలో తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో హఫీజ్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే స్థాయికి భాష దిగజారడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. సీఎం కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, సంబంధిత ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

#### 'స్పీకర్ కంటతడి మనసును కలచివేసింది'

ఈ వ్యవహారంపై సభలో మాట్లాడుతున్న సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకోవడం తనను తీవ్రంగా కలచివేసిందని హఫీజ్ పేర్కొన్నారు.“రాజకీయ నాయకుడికి పదవికంటే ముందు వ్యక్తిత్వం, మాటకు సంస్కారం అవసరం. రాజకీయంగా ఎంతటి విభేదాలైనా ఉండవచ్చు. కానీ ఒక వ్యక్తి తల్లిని, కుటుంబాన్ని కించపరిచే స్థాయికి రాజకీయ భాష దిగజారకూడదు. సభాపతి కన్నీరు పెట్టుకునే పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి బాధాకరం” అని హఫీజ్ ఆవేదన వ్యక్తం చేశారు.స్పీకర్ ఒక్క పార్టీకి చెందిన వ్యక్తి కాదు'స్పీకర్ కుర్చీలో కూర్చున్న తర్వాత ఆయనను పార్టీ కోణంలో చూడకూడదని హఫీజ్ అన్నారు. సభలో అధికార, ప్రతిపక్ష సభ్యులందరికీ ఆయన సభాపతేనని పేర్కొన్నారు. “స్పీకర్‌ను గౌరవించడం అంటే రాజ్యాంగ వ్యవస్థను గౌరవించడం. ఆ కుర్చీని అవమానించడం అంటే ప్రజలు ఎన్నుకున్న మొత్తం శాసనసభ గౌరవాన్నే దెబ్బతీయడం” అని వ్యాఖ్యానించారు.

#### 'కేసీఆర్ మౌనం వీడాలి'

ఈ ఘటనపై ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్‌రావు స్పందించాలని హఫీజ్ కోరారు. జరిగిన పరిణామాలపై విచారం వ్యక్తం చేసి సభకు క్షమాపణ చెప్పడం ద్వారా చట్టసభల గౌరవాన్ని నిలబెట్టాలని అన్నారు.

“ఇది కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరాటంగా చూడాల్సిన విషయం కాదు. రేపు ఏ పార్టీకి చెందిన వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉన్నా ఆ పదవికి ఇదే గౌరవం ఇవ్వాలి. ఇలాంటి విషయాల్లో రాజకీయాలకు అతీతంగా ఒకే గొంతుతో ఖండించాలి” అని పేర్కొన్నారు.

#### 'మాటకు హద్దు.. రాజకీయానికి సంస్కారం ఉండాలి '

ప్రజాప్రతినిధులను చూసి యువతరం రాజకీయాలను నేర్చుకుంటుందని, అందువల్ల చట్టసభ సభ్యులు ఉపయోగించే భాష సమాజానికి ఆదర్శంగా ఉండాలని హఫీజ్ అభిప్రాయపడ్డారు.విమర్శించండి.. ప్రశ్నించండి.. ప్రభుత్వంతో పోరాడండి. అది ప్రతిపక్ష హక్కు. కానీ కుటుంబాలను రాజకీయాల్లోకి లాగడం, వ్యక్తిగత గౌరవాన్ని గాయపరిచే భాష ఉపయోగించడం మాత్రం తెలంగాణ రాజకీయ సంస్కృతి కాకూడదు” అని హఫీజ్ పేర్కొన్నారు.కాగా, తన వ్యాఖ్యలు స్పీకర్‌ను ఉద్దేశించినవి కావని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖండించారు. తన వ్యాఖ్యలను స్పీకర్‌ను ఉద్దేశించినవిగా భావిస్తే వాటిని ఉపసంహరించుకుంటూ విచారం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మీ కళ్లతో.. మరొకరికి వెలుగు

### - వైద్య సాంకేతికతతో నేత్రదానం సద్వినియోగం
### - చూపు కోల్పోయిన వారికి కొత్త జీవితం: డాక్టర్ స్రవంతి




గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )ఆధునిక వైద్యశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నేత్రదానానికి మరింత ప్రాధాన్యత పెరిగిందని మెగా కంటి వైద్య ఆసుపత్రి డాక్టర్ స్రవంతి అన్నారు. ఒక వ్యక్తి మరణించిన అనంతరం దానం చేసిన కళ్లలోని కార్నియాను వైద్యపరంగా సేకరించి, అవసరమైన వారికి కార్నియా మార్పిడి ద్వారా చూపును అందించే అవకాశం ఉందని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ నేత్రదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మెగా ఆసుపత్రిలో గతంలో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను డాక్టర్ స్రవంతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల్లో మృతిచెందిన వారితో పాటు సాధారణంగా మరణించిన చిన్నారుల నుంచి వృద్ధుల వరకు, వైద్యపరంగా అనుకూలమైన సందర్భాల్లో నేత్రదానం చేయడం ద్వారా చూపు కోల్పోయిన వారికి వెలుగును అందించవచ్చని చెప్పారు.

దాతల నుంచి సేకరించిన కార్నియాను ప్రత్యేక వైద్య ప్రక్రియల ద్వారా పరీక్షించి, భద్రపరిచి అవసరమైన రోగులకు కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలో ఉపయోగిస్తారని డాక్టర్ స్రవంతి వివరించారు. ఈ విధానం ద్వారా కంటి చూపు కోల్పోయిన కొందరు రోగులకు చూపును పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకే నేత్రదానం అనేది ఒకరి మరణానంతరం మరొకరి జీవితంలో వెలుగులు నింపే గొప్ప మానవతా కార్యక్రమమని పేర్కొన్నారు.మరణించిన వ్యక్తి నుంచి నిర్ణీత సమయంలో నేత్రాలను సేకరించడం ద్వారా వాటిని వైద్యపరంగా సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. రక్తం, కిడ్నీలు, కళ్లతో పాటు ఇతర అవయవాలను కూడా దానం చేసే అవకాశం ఉందని, అవయవదానంపై ప్రజలు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఆత్మీయులను కోల్పోయిన బాధలోనూ వారి కళ్లను మరొకరి జీవితంలో వెలుగుగా చూడగలగడం దాత కుటుంబాలకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని డాక్టర్ స్రవంతి అన్నారు. నేత్రదానం విషయంలో ఎలాంటి అపోహలకు, మూఢనమ్మకాలకు లోనుకాకుండా ప్రజలు ముందుకు రావాలని కోరారు.అంతర్జాతీయ నేత్రదాన దినోత్సవం సందర్భంగా మెగా ఆసుపత్రి ఆధ్వర్యంలో గతంలో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. నేత్రదానం చేసిన కుటుంబాల సేవలను డాక్టర్ స్రవంతి ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ నరేష్ బాబు, ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ పద్మజ్యోతి, డాక్టర్ శైలజ, నంగునూరి సత్యనారాయణతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోండి ఆదర్శంగా ఉండండి

### - డాక్టర్ సత్యనారాయణ స్వామి
### - అత్యాధునిక క్యాత్ ల్యాబ్‌తో గుండె చికిత్సలపై విలేకరులకు అవగాహన
### నాలుగు నెలల్లో 80 మందికి అంజియోగ్రామ్.. 30 మందికి స్టంట్లు

ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్) జిల్లాలోని మారుమూల ప్రాంతమైన ఎల్లారెడ్డిపేటలో అత్యాధునిక వైద్య సేవలకు వేదికగా అశ్విని మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిలుస్తోంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న అశ్విని ఆసుపత్రి. కాలానుగుణంగా ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతోంది.

#### అత్యాధునిక క్యాత్ ల్యాబ్‌తో గుండె వైద్యం

ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నారు. గుండెకు సంబంధించిన సమస్యలను సకాలంలో గుర్తించి, అవసరమైన చికిత్స అందించడం ద్వారా రోగులకు ప్రాణాపాయం నుంచి రక్షణ కల్పిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు విలేకరులకు తెలిపారు.

గుండె వైద్య నిపుణులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం క్యాత్ ల్యాబ్ ద్వారా గుండె రోగులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందిస్తోంది.

#### నాలుగు నెలల్లో 80 మందికి అంజియోగ్రామ్ పరీక్షలు

గత నాలుగు నెలల్లోనే అశ్విని ఆసుపత్రిలో 80 మంది గుండె వ్యాధి బాధితులకు అంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గోవర్ధనం సత్యనారాయణ స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ అభినయ్, గుండె వైద్యులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.అంజియోగ్రామ్ పరీక్షల ద్వారా గుండె రక్తనాళాల్లో ఉన్న బ్లాకులను గుర్తించి, రోగి పరిస్థితిని బట్టి తదుపరి చికిత్సను నిర్ణయిస్తున్నట్లు వారు వివరించారు.

#### 30 మందికి గుండెలో స్టంట్లు

అంజియోగ్రామ్‌లో గుండె రక్తనాళాల్లో బ్లాకులు ఉన్నట్లు గుర్తించిన 30 మంది రోగులకు స్టంట్లు వేసినట్లు వైద్యులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందించడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పలువురు రోగులను కాపాడి వారి ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు.గుండె రక్తనాళాల్లో బ్లాకులు ఉన్న రోగులకు అవసరమైన చికిత్సను అందించడంతో పాటు అతితక్కువ ప్యాకేజీ ద్వారా స్టంట్ చికిత్సను అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామీణ ప్రాంత ప్రజలకు గుండె వైద్యం మరింత అందుబాటులోకి వస్తోందని తెలిపారు.

#### సకాలంలో వైద్యం.. ప్రాణాలకు రక్షణ

గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం ఎంతో కీలకమని వైద్యులు పేర్కొంటున్నారు. గుండె రక్తనాళాల్లో బ్లాకులు ఏర్పడినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చని సూచిస్తున్నారు.స్థానికంగానే క్యాత్ ల్యాబ్, గుండె వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉండటంతో ఎల్లారెడ్డిపేటతో పాటు పరిసర మండలాల ప్రజలకు అత్యవసర గుండె వైద్యం చేరువైందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి.

#### ఆరోగ్యశ్రీతో డయాలసిస్ సేవలు

కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు కూడా అశ్విని ఆసుపత్రి సేవలు అందిస్తోంది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది. స్థానికంగానే డయాలసిస్ సేవలు పొందే అవకాశం కల్పించడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను తగ్గిస్తోంది.

#### నరాలు, ఎముకలు, కీళ్లకు ప్రత్యేక వైద్యం

నరాల సంబంధిత వ్యాధులతో పాటు ఎముకలు, కీళ్ల సమస్యలకు ప్రత్యేక వైద్య నిపుణులతో చికిత్స అందిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు.ముఖ్యంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు సహా ఆర్థోపెడిక్ విభాగంలో ఆధునిక చికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.

#### పాము కాటు.. విషం తాగిన వారికీ అత్యవసర సేవలు

అత్యవసర వైద్య సేవల్లోనూ అశ్విని ఆసుపత్రికి స్థానికంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. పాము కాటు, విష పదార్థాలు తీసుకోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందించి పలువురి ప్రాణాలను కాపాడిన అనుభవం ఆసుపత్రికి ఉందని వైద్యులు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అందుబాటులో ఉండే వైద్యశాల ఎంతో అవసరమని, ఆ దిశగా



అశ్విని ఆసుపత్రి నిరంతరం సేవలు అందిస్తోందని తెలిపారు.

#### నాలుగు దశాబ్దాల సేవా ప్రస్థానం

అశ్విని ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ గోవర్ధనం సత్యనారాయణ స్వామి, ఆయన తనయుడు, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ అభినయ్ సారథ్యంలో నాలుగు దశాబ్దాలుగా ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి.కాలానుగుణంగా ఆధునిక వైద్య సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు.

#### ఒకే చోట.. అనేక వైద్య సేవలు

గుండె వైద్యం, క్యాత్ ల్యాబ్ సేవలు, అంజియోగ్రామ్, స్టంట్ చికిత్సలతో పాటు కిడ్నీ రోగులకు డయాలసిస్, నరాల వ్యాధులు, ఎముకలు, కీళ్ల సమస్యలు, మోకాళ్ల మార్పిడి, అత్యవసర వైద్యం తదితర సేవలను అందుబాటులో ఉంచడం అశ్విని ఆసుపత్రి ప్రత్యేకతగా నిలుస్తోంది.మారుమూల ప్రాంతంలో ప్రారంభమైన ఆసుపత్రి నాలుగు దశాబ్దాల కాలంలో ఆధునిక వైద్య సేవలకు కేంద్రంగా ఎదగడం విశేషం. గత నాలుగు నెలల్లో 80 అంజియోగ్రామ్ పరీక్షలు, 30 స్టంట్ చికిత్సలు నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించడం ద్వారా గుండె వైద్య విభాగంలో అందిస్తున్న సేవల విస్తృతిని తెలియజేస్తోంది.

గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్యం.. అందుబాటు ధరల్లో చికిత్స.. అత్యవసర వేళల్లో సకాలంలో వైద్య సేవలు --- ఈ లక్ష్యాలతో అశ్విని మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎల్లారెడ్డిపేట ప్రాంత ప్రజలకు వైద్య భరోసాగా నిలుస్తోంది.

# హద్దు, అదుపులేని హిజ్రాల ఆగడాలు

## చోద్యం చూస్తున్న పోలీసులు

- హిజ్రాల బలవంతపు వసూళ్ల మాఫియాపై చర్యలేవి
- గృహప్రవేశాలు, షాపు ఓపెనింగ్స్, పెళ్ళిళ్ళే టార్గెట్
- తమ సొంత నెట్ వర్క్‌తో శుభకార్యాల సమాచారం
-సమస్యను పరిష్కరించడానికి అవసరమైన కఠిన చట్టాలు అమలు చేయాలి.
- హిజ్రాల పేరుతో నకిలీ మాఫియా
- పోలీసుల ఉదాసీన వైఖరితో రెచ్చిపోతున్న మాఫియా
- నగరంలోని ప్రధాన కేంద్రాల్లో తిష్ఠవేసి వాహణధారులకు వేదింపులు
- హిజ్రాల ఆగడాలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రోజు రోజుకు శృతిమించి పోతున్న హిజ్రాల ఆగడాలతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బందు మిత్రులతో కలసి శుభకార్యాలు జరుపుకుంటున్న సమయంలో ఒక్కసారిగా విరుచుకుపడి అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయడం, అడిగినంత డబ్బులు ఇవ్వలేదనే కారణంతో దౌర్జన్యానికి దిగడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తించడం, అసభ్య పదాజాలంతో దూషించడం వంటి దారుణాలకు పాల్పడడం పరిపాటిగా మారింది. ఇలాంటి సంఘటనలపై ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాల వంటి శుభకార్యాల సందర్భాలలో హిజ్రాలు భయభ్రాంతులకు గురిచేస్తుడడం పై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు కోసం సామాన్య ప్రజల సంతోషాన్ని ఆవిరి చేస్తు శుభకార్యాల సమయంలో బంధుమిత్రుల సమక్షంలో అత్యంత హేయమైన, జుగుప్సాకరమైన పదజాలాన్ని ఉపయోగించి అత్యంత నీచంగా ప్రవర్తించే హిజ్రాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సొంత నెట్ వర్క్ తో శుభకార్యాల సమాచారం

ఎక్కడ ఏ చిన్న ఫంక్షన్ జరిగిన హిజ్రాలు తమ నెట్ వర్క్ ద్వార ముందుగానే సమాచారం సేకరిస్తారు. ముఖ్యంగా టెంట్‌హౌజ్, వాచ్‌మెన్లు, సన్నాయి మేళం, గృహ ప్రవేశాలకు గోవును తెచ్చే వాళ్ళు, పూజారులతో కార్యాల వివరాలు, లోకేషన్ల సమాచారాన్ని సేకరిస్తారని సమాచారం. అయితే దీనికి గాను ప్రతి లోకేషన్‌కు రూ.2 నుంచి 3 వేల వరకు ముట్టచెప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇక ముందస్తు సమాచారం లేని వారు గల్లీ గల్లీ వెతుక్కుంటు శుభకార్యాలు జరిగే వారి నుండి డబ్బులు అడుక్కుంటారు. అయితే హిజ్రాల్లో కొందరు మాత్రమే డబ్బుల కోసం డిమాండ్ చేసి భయభ్రాంతులకు గురిచేస్తుండడం వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందని పలువురు హిజ్రాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు దాతలు స్వయంగా హిజ్రాలకు సమాచారం ఇచ్చి తమ ఇంటికి పిలిపించుకొని ఆశీర్వాదం, దిష్ఠి తీయించుకొని డబ్బులు ఇస్తుంటారని కొందరు హిజ్రాలు తెలిపారు.

### బలవంతపు వసూళ్లు

గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా హిజ్రాల ఆగడాలకు హద్దు, అడ్డు లేకుండా పోయింది. ముఖ్యంగా హిజ్రాల పేరుతో మాఫియా ఆగడాలు, వేధింపులు, బలవంతపు వసూళ్లతో ప్రజలను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారు. వివాహం, గృహ ప్రవేశం, పిల్లల బారసాల లేదా వ్యాపార సంస్థల ప్రారంభోత్సవం లాంటి శుభకార్యాలు ఏవి ఉన్నా అక్కడ ప్రత్యక్షమై వేలాది రూపాయల నగదు ఇవ్వాలని డిమాండ్ చేయడం సాధారణమైపోయింది. అడిగినంత ఇవ్వకపోతే వికృత చేష్టలకు దిగడం, అసభ్యకర పదజాలంతో దూషించడం, శాపనార్థాలు పెట్టడం వంటి చర్యలతో వేడుకలు జరుపుకుంటున్న కుటుంబాలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తుండడం గమనార్హం.

### నకిలీ హిజ్రాల మాఫియా

ఈ అరాచకాల వెనుక అసలైన హిజ్రాల కంటే నకిలీ హిజ్రాల మాఫియా ఉందని నగరంలోని ఐటీ పరిసరాలు , కూకట్‌పల్లి, సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్ వంటి పలు ప్రాంతాల నుంచి అనేక ఫిర్యాదులు రావడం కలకలం రేపుతోంది. కొంతమంది యువకులు సులభంగా డబ్బు సంపాదించే మార్గంగా మహిళా దుస్తులు ధరించిన నకిలీ హిజ్రాలు నగరంలోని ప్రధాన చౌరస్తాలు, సిగ్నళ్లు, ట్రాఫిక్ జంక్షన్లు వద్ద వాహనదారులను తీవ్రంగా వేధిస్తున్నారు. స్వయంగా గుర్తింపు పొందిన హిజ్రా సంఘాలు కూడా ఈ క్రాస్ డ్రెస్సింగ్ దందాలపై ఆందోళన వ్యక్తం చేస్తు, నకిలీల వల్ల అసలైన వారికి చెడ్డపేరు వస్తోందని పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి.

### తగ్గని హిజ్రాల వేధింపులు

హిజ్రాల వేదింపులు బలవంతపు వసూళ్లపై పోలీస్ యంత్రాంగం దృష్టి సారించి అకస్మిక దాడులు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే హిజ్రాల ఆగడాలపై ఎన్ని ఆంక్షలు విధించినను సమస్య తీవ్రత తగ్గకపోవడం గమనార్హం. ముఖ్యంగా నగర విస్తరణ , బలమైన దందా. నగరంలో ఏ ప్రాంతంలో ఏ శుభకార్యం జరుగుతోందో తెలుసుకోవడానికి సొంత నెట్ వర్క్, దీనికితోడు పోలీస్ కేసులు నమోదు చేసే సెక్షన్లు బెయిలబుల్ కావడం వల్ల నిందితులు సులభంగా బయటకు వచ్చి మళ్లీ అదే దందా కొనసాగించడంతో సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తోంది.

### పోలీసుల ఉదాసీన వైఖరితో సమస్య జఠిలం

మరోవైపు చట్టపరమైన, సామాజిక సున్నితత్వం కూడా ఈ సమస్యను అదుపు చేయడంలో నిరోధకంగా మారుతోంది. పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించే క్రమంలో హక్కుల సంఘాలు, చట్టపరమైన పరిమితులు అడ్డురావడం, నిజమైన హిజ్రాలను గుర్తించే శాస్త్రీయ ప్రక్రియ లేకపోవడం వంటి అంశాలు నేరగాళ్లకు వరంగా మారింది. దీనికి తోడు ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో పోలీసుల నచ్చజెప్పే ధోరణితో హిజ్రాల అరాచకాలు ఆగడం లేదు.

### కఠిన చట్టాలు తీసుకురావాలి

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కేవలం తాత్కాలిక అరెస్టులు, కేసులకు పరిమితం కాకుండా కఠిన చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది. పటిష్టమైన సాంకేతికత పరిజ్ఞానంతో ఫంక్షన్ హాళ్ల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, గస్తీని తీవ్రతరం చేయడంతో పాటు సార్వజనిక ప్రాంతాల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉంది.

సమాజంలో వారి జీవనోపాధికి పునరావాస అవకాశాలు కల్పిస్తూనే, నేరాలకు పాల్పడే నకిలీ హిజ్రాలపై ఉక్కుపాదం మోపి గ్రేటర్ ప్రజలకు మానసిక వేధింపుల నుండి ఉపశమనం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**బ్రహ్మోత్సవాలకు ముందస్తు శుద్ధి కార్యక్రమం**

**సెప్టెంబరు 15 నుంచి 23 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**

**: అదనపు ఈవో వెంకయ్య చౌదరి**



తిరుమల(ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం ఆగమోక్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, అర్చకులు, అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం కొనసాగింది. ఆనందనిలయం నుంచి బంగారువాకిలి వరకు ఆలయంలోని వివిధ ప్రాంతాలు, ఉపాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పులు, పూజా సామగ్రిని శుద్ధి చేశారు.

### పరిమళ జలంతో ప్రోక్షణ

తిరుమంజనం సందర్భంగా శ్రీవారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. ఆలయ శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో సిద్ధం చేసిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.శుద్ధి కార్యక్రమం పూర్తయిన తర్వాత మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి అర్చకులు ప్రత్యేక పూజలు, నైవేద్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతించారు.

### బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అనంతరం అదనపు ఈవో వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడారు. సెప్టెంబరు 15 నుంచి 23వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు చెప్పారు.బ్రహ్మోత్సవాలతోపాటు ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి వంటి ముఖ్య పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆగమ సంప్రదాయంగా వస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీటీడీ పాలకమండలి సభ్యులు, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయ కమిటీలో :సుష్మిత

**- ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియామకం- దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ**



విజయవాడ(ప్రశ్న న్యూస్) ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం పాలకమండలిలో మెగాస్టార్ చిరంజీవి పెద్ద కుమార్తె సుష్మిత కొణిదెలకు చోటు లభించింది. ఆమెను ఆలయ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.ఆలయ పాలకమండలి కార్యకలాపాల్లో ప్రత్యేక ఆహ్వానితురాలిగా సుష్మిత పాల్గొననున్నారు. దేవస్థానానికి సంబంధించిన కార్యక్రమాలు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు తదితర అంశాల్లో పాలకమండలితో కలిసి ఆమె సేవలందించే అవకాశం ఉంది.సినీ రంగంలో కాస్ట్యూమ్ డిజైనర్‌గా, నిర్మాతగా సుష్మిత కొణిదెలకు గుర్తింపు ఉంది. చిరంజీవి కుటుంబానికి చెందిన ఆమెకు కనకదుర్గమ్మ ఆలయ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితురాలిగా అవకాశం కల్పించడం ఆసక్తికరంగా మారింది.దేవాదాయ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమె నియామకం అమల్లోకి రానుంది.

# సైదాబాద్ లోక్‌ఆయుక్త కాలనీ కమ్యూనిటీ హాల్‌పై అక్రమ ఆధిపత్యం

## -ప్రజల కమ్యూనిటీ హాల్‌పై కబ్జా కోరలు

-లోక్‌ఆయుక్త కాలనీ హాల్ అన్యాక్రాంతం- అధికారుల మౌనం వెనుక మతలబేంటి.?
-జీహెచ్‌ఎంసీ ఆస్తిపై కబ్జాదారుల కన్ను-అసోసియేషన్ లేదు, తాళాలు మాత్రం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో
-ప్రభుత్వ భవనానికి కబ్జా గ్రహణం-కబ్జా దందాకు అధికారుల అండదండలా.?
-ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని మలక్‌పేట్ సర్కిల్ అధికారులు
-తాళాలు ఎవరిచ్చారు.? కబ్జా ఎలా జరిగింది.?-ప్రజల ఆస్తి.. కబ్జాదారుల సొంతమా.?
-పదేళ్లుగా అసోసియేషన్ లేదు.. అయినా హాల్‌పై ప్రైవేటు పెత్తనం-కమ్యూనిటీ హాల్ కబ్జా.. అధికారులు ఖామోష్
-మలక్‌పేట్ డిప్యూటీ కమిషనర్ మౌనంపై స్థానికుల అనుమానాలు జీహెచ్‌ఎంసీ ఆస్తికి రక్షణేది.?
-కబ్జాదారుల చేతుల్లోకి తాళాలు.. అధికారుల తీరుపై ఆగ్రహం-కబ్జాదారులకు జీహెచ్‌ఎంసీ ద్వారాలు తెరిచిందా.?
-ప్రజల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్‌పై అక్రమ ఆధిపత్యం-కబ్జా కళ్ల ముందే.. అధికారులు నిద్రమత్తులో
-లోక్‌ఆయుక్త కాలనీ కమ్యూనిటీ హాల్‌పై చర్యలేవీ.?






మలక్ పేట్ (ప్రశ్న న్యూస్) ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన ప్రభుత్వ ఆస్తులు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చార్మినార్ జోన్, మలక్‌పేట్ సర్కిల్‌లో సైదాబాద్ కాలనీలో ఉన్న లోక్‌ఆయుక్త కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం అన్యాక్రాంతమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఉపయోగం కోసం నిర్మించిన ఈ భవనం ఇప్పుడు కొందరి ఆధీనంలో ఉండటం వెనుక అధికారుల నిర్లక్ష్యమా.? లేక తెరవెనుక వ్యవహారాలున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రజల కోసం నిర్మిస్తే.. కబ్జాదారుల కోసం వదిలేశారా.?

సుమారు 12 ఏళ్ల క్రితం జీహెచ్‌ఎంసీ తన సొంత నిధులతో కాలనీ వాసుల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్‌ను నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. కొంతకాలం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యకలాపాలు కొనసాగగా, సుమారు పదేళ్ల క్రితమే ఆ అసోసియేషన్ గడువు ముగిసిందని పేర్కొంటున్నారు. అప్పటి నుంచి కొత్త అసోసియేషన్ ఏర్పడకపోయినా కమ్యూనిటీ హాల్‌ను మున్సిపల్ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని పరిరక్షించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా పరిస్థితులు మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అసోసియేషన్ లేదు.. మరి తాళాలు ఎవరి చేతుల్లో.?

అసోసియేషన్ లేకపోతే కమ్యూనిటీ హాల్ తాళాలు మున్సిపల్ అధికారుల వద్దే ఉండాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కానీ ప్రస్తుతం తాళాలు కొందరు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లాయి.? వారికి భవనాన్ని ఉపయోగించే అధికారం ఎవరు ఇచ్చారు.? జీహెచ్‌ఎంసీ నుంచి ఏమైనా అనుమతి ఉందా.? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఫిర్యాదులు ఫైళ్లలోనే, కబ్జా మాత్రం కొనసాగుతూనే

కమ్యూనిటీ హాల్‌ను ఖాళీ చేయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని పలుమార్లు మలక్ పేట్ సర్కిల్ అధికారులకు స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలక్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు విషయం తెలిసినా చర్యలు తీసుకోకపోవడంపై వారు మండిపడుతున్నారు. ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోకుండా అధికారులు మౌనం వహిస్తుండటంతోనే కబ్జాదారులకు మరింత ధైర్యం వస్తోందని ఆరోపిస్తున్నారు.

### మున్సిపల్ అధికారుల మౌనం ఎందుకు.?

ప్రభుత్వ ఆస్తి పరిరక్షణలో అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. కమ్యూనిటీ హాల్‌పై ఎవరికైనా హక్కు లేదా వినియోగ అనుమతి ఉంటే సంబంధిత పత్రాలను అధికారులు బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా భవనాన్ని వినియోగిస్తుంటే తక్షణమే ఖాళీ చేయించి జీహెచ్‌ఎంసీ ఆధీనంలోకి తీసుకోవాలని కోరుతున్నారు.కొంతమంది స్థానికులు మాత్రం అధికారులు, సంబంధిత వ్యక్తుల మధ్య అంతర్గత ఒప్పందాలు జరిగాయా.? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాల్‌ను అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ఎవరికైనా అధికారులు సహకరించారా.? ప్రభుత్వ ఆస్తి వినియోగంపై ఏమైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా.? అనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే వీటికి సంబంధించిన వాస్తవాలను విజిలెన్స్ అధికారులు స్పష్టమైన విచారణ ద్వారా వెల్లడించాల్సి ఉంది.

### కమిషనర్ కర్ణన్ స్పందించాలి

ప్రజాధనంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కబ్జా నుంచి కాపాడాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీదే. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ కమిషనర్, చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ స్పందించి కమ్యూనిటీ హాల్‌పై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా భవనాన్ని వినియోగిస్తుంటే వెంటనే ఖాళీ చేయించి, తాళాలను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ప్రజల కోసం నిర్మించిన భవనం ప్రజలకే దక్కుతుందాఏ? లేక కబ్జాదారుల ఆధీనంలోనే కొనసాగుతుందా.? అన్నది జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల చర్యలతో తేలాల్సి ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588